ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 3, 2026 | సంపుటి - 22 | సంచిక 156 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మోదీ దుర్మార్గాలపై

# యుద్ధం

## ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు

- బయటపడుతున్న ప్రధాని అరాచక చర్యలు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్



**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు.ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.**

**వికారాబాద్,మార్చి2(నినాదం):** పార్టీ నిర్మాణం పై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు.

## రాహుల్‌ను ప్రధాని చేయడమే

వివరాలు 2

# మన కర్తవ్యం

**లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు.**

వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు సీఎం రేవం త్ చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు.

- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం
- డిసిసి అధ్యక్షులు శిక్షణ శిబిరం ముగింపులో సిఎం రేవంత్

# రూ.వేయికోట్లు వసూలుకు వచ్చారా

## రాహుల్ రాకపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా

- అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు
- ఎక్స్‌వేటర్లతో ఇసుక తవ్వకాలే నిదర్శనం
- సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు
- ఈ వేలంలో భారీగా కరప్షన్
- వెంటనే మైనింగ్ ప్రక్రియ ఆపాలి
- సీఎం రేవంత్‌కు కేటిఆర్ బహిరంగ లేఖ



**ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు.**

**హైదరాబాద్,మార్చి2(నినాదం):** లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడంపై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు. ▸▸తరువాయి 2లో..



యుద్ధంతో బంగారం

## ధరల షాక్

ఏకంగా తొమ్మిదిన్నర వేలు పెరుగుదల

గత వారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు ఏకంగా 9,430 రూపాయల మేర ప్రియం కాగా, 22 క్యారెట్ల బంగారం ధరలో 8,550 రూపాయల పెరుగుదల నమోదైంది.

2

స్టాక్ మార్కెట్లపై

## యుద్ధం ప్రభావం

తీవ్రంగా నష్టపోయిన సూచీలు




2

దుబాయ్‌లో చిక్కుకున్న

## మంత్రి తుమ్మల

క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత



# హిందువులంతా ఐక్యంగా పోరాడాలి



- బాన్సువాడ ఘటన దురదృష్టకరం
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

2



# శ్రీపాదరావు బాటే ఓ పాఠశాల

- కర్ణాటక అసెంబ్లీ శాసనసభాపతి
- ఆ పాదాల చరిష్మాను చెరగనివ్వం
- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మార్చి2(నినాదం):**

సమిష్టి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి శ్రీపాదరావు బాటే ఓ పాఠశాలవంటిదని కర్ణాటక శాసనసభాపతి యుటీ ఖాదర్ ఫరీద్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండా ప్రకాష్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సినీ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు కలిసి శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక శాసనసభాపతి మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి శ్రీపాదరావు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించి జీవితాంతం సమగ్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ ఆయన కుమారుడు మంత్రి శ్రీధర్ బాబు ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. అదే తీరులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురికి "శ్రీపాదరావు జీవిత సాఫల్య పురస్కారం" ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, దుర్గావాణి, పలువురు ఎమ్మెల్యేలు, సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయం మేరకు


# నడుచుకోవాలి

- ప్రభుత్వ సేవల్లో లోపం రాకుండా చూడాలి
- బాణాసంచా ప్రమాదంపై శివకాశికి వెళ్లి స్టడీ
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

2

**అమరావతి,మార్చి2(నినాదం):**

**ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని, అధికారులు ఆ మేరకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.**



అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చిచెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గ కుండా పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని స్పష్టం చేశారు. ఏపీలో కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో 'పబ్లిక్ పర్సెప్షన' కు అధిక ప్రాధాన్యతని స్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ పై క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు.



జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

## రిపోర్ట్‌పై వాదనలు

విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

2

**హైదరాబాద్, నినాదం:**

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్ట్ ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కేసీఆర్, హరీశ్ రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం

# ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

- ఇజ్రాయిల్ దాడులు ఉధృతం
- లెబనాన్‌పై దాడిలో హిజ్బుల్ చీఫ్ మృతి
- సౌదీ వార్త 'అల్ హదత' ధృవీకరణ
- ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం
- సౌదీలో అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రంపై దాడి
- ఇజ్రాయిల్ దాడుల్లో 550 మంది మృతి
- ఇరాన్ అధికారిక మీడియా వెల్లడి

2

**లెబనాన్,మార్చి2(నినాదం):** పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన భీకరవైమానిక దాడుల్లో లెబనాన్ పార్లమెంట్‌లోని హెజ్‌బొల్లా బ్లాక్ అధిపతి మహ్మద్ రాడ్ మరణించారు. ఆయన మృతితి చెందినట్లు సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ వార్త 'అల్ హదత' పేర్కొంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని హెజ్‌బొల్లా



# మూసీపై

## బీఆర్ఎస్, బీజేపీల గోల

గుజరాత్ వెళ్లి వివరాలు తెలుసుకోవాలి

మండిపడ్డ మంత్రి వాకిటి శ్రీహరి

2

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**న్యూఢిల్లీ, నినాదం:**

మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌ రులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పా టు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది.

2

# భూదాన్ భూముల్లో రికార్డుల మాయాజాలం

## 'భూభారతి' పోర్టలా లేక 'భూభక్షక' పోర్టలా..

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ



**ఖమ్మం, మార్చి 2 (నినాదం)**

భూదాన్ భూముల్లో రికార్డుల మాయాజాలం స్పష్టం అవుతోందని.. కలెక్టర్ గారు, ఇది 'భూభారతి' పోర్టలా లేక 'భూభక్షక' పోర్టలా? పేదల కోసమే ఆవిర్భవించిన భూదాన యజ్ఞ బోర్డ్ తాజాగా ఖమ్మం వెలుగుమట్లలో భూకబ్జా దారులకు వరంగా మారిందని, అధికారులారా ఇకనైనా, మీ కళ్లు తెరిచే వరకు ఈ పోరాటం ఆగదు", అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో వెలుగుమట్ల భూదాన్ భూముల నిమిత్తం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ, "వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో సాగుతున్న భూదాన్ భూముల అక్రమ దందాపై జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు. పేదవాడి సొంతింటి కల కోసం వినోభాభావే గారు ప్రారంభించిన భూదాన్ ఉద్యమ స్ఫూర్తిని, నేడు ఖమ్మం జిల్లాలో కొందరు అధికారులు, రాజకీయ నాయకులు కలిసి సమాధి చేస్తున్నారు. రికార్డుల సాక్షిగా పచ్చి అబద్ధాలు – ఎవరిని మోసం చేస్తున్నారు? 1963లలో దానంగా వచ్చిన భూమి రికార్డులను పరిశీలిస్తే అధికారుల అసలు రంగు బయటపడుతుంది. నాడు (1963): సర్వే నంబర్ 147, 148, 149 లలో 31 ఎకరాల 20 గుంటల భూమిని కుర్రానంద, తులస్య, దేశ్య, షేక్ మజీద్ సాబ్, గలాలు సాబు, అక్బర్ సాబ్, దోమ అచ్చయ్య, రెంటు పల్లి సుబ్బయ్య, పల్నాటి చంద్రయ్య, రెడ్డబోయిన వెంకటేశ్వర్లు వంటి నిరుపేదలకు కేటాయించారు.

నేడు: 'భూభారతి డిజిటల్ పోర్టల్‌లో అసలైన లబ్ధిదారుల పేర్లు మాయమైపోయాయి. 148 సర్వే నంబర్‌లో ప్రైవేట్ వ్యక్తుల పేర్లు ఎలా వచ్చాయి? వ్యవసాయ భూమి 'నాన్-అగ్రికల్చర్'గా ఎలా మారింది? ఆర్డీవో ప్రొసీడింగ్స్ లేకుండా, భూదాన్ భూములను కమర్షియల్ లేఅవుట్లుగా మార్చడానికి మీకు అధికారం ఎవరిచ్చారు? 149 సర్వే నంబర్‌లో 14 ఎకరాల భూమిలో 'రియల్ బెనిఫిషరీస్' కనపడకుండా పోవడం వెనుక ఉన్న చీకటి ఒప్పందాలేవరివి? కలెక్టర్ గారు, మీరు చట్టానికి లోబడి పనిచేస్తున్నారా లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా? మీ ముందు మూడు సూటి ప్రశ్నలు ఉంచుతున్నాను: 1. వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని ప్రతి సర్వే నంబర్‌లో భూదాన్ భూమి విస్తీర్ణం ఎంతో బహిరంగంగా చెప్పగలరా? 2. 1963లో దానంగా వచ్చిన భూమికి, నేటి రికార్డులకు పొంతన ఎందుకు లేదు? 3. ఆర్డీవో ప్రొసీడింగ్స్ లేకుండా భూ బదలాయింపులు చేసిన అధికారులను సస్పెండ్ చేసే దమ్ము మీకుందా? "వంద గజాల్లో ఇల్లు కట్టుకున్న పేదలను రోడ్డున పడేయడమేనా మీ ప్రతాపం? 31 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు.. ఆ భూమిని తిరిగి పేదలకే ఇస్తారా లేక ధనవంతులకు దారాదత్తం చేస్తారా?" మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత ప్రభుత్వంపై నెపం నెట్టి తప్పుకోవాలని చూస్తున్నారు. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకున్నది ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి అధికారుల అక్రమ చొరబాటును మాత్రమే. ఇక తుమ్మల నాగేశ్వరరావు గారు.. మీ 'షాడో మంత్రుల' పెత్తనాన్ని సహించేది లేదు. అధికారులు చట్టానికి లోబడి పని చేయాలి తప్ప, రాజకీయ నేతల కళ్లెదుట మోకరిల్లకూడదు. వెలుగుమట్ల భూదాన్ భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఇంటికి పంపాలని డిమాండ్ చేస్తూ, పేదల ఇళ్లను ముట్టుకుంటే ఖమ్మం గడ్డపై పెను విప్లవం తప్పదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం రూరల్ మండల్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగబోయిన సతీష్, నాయకులు బలుసు మురళి కృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.



### ఖమ్మం ఆర్డీఓగా శ్రీనివాసరావు

## బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం, మార్చి 2 (నినాదం ):**

ఖమ్మం ఆర్డీఓగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఖమ్మం ఆర్డీవో గా బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు.

## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు అర్హత సాధించిన విద్యార్థులు



**ఆర్మూర్, మార్చి 2 (నినాదం)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని స్థానిక శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు భూక్యా రామ్ చరణ్ ,మైలరం మన్విత్ ,దేగవత్ అశ్వంత్ అనే విద్యార్థులు శనివారం రోజున వెలువడిన ఆల్ ఇండియ సైనిక్ స్కూల్ ఫలితాలలో శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాలకు చెందిన ఈ ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు. ఈ సందర్భంగా శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాలలో సైనిక స్కూలుకు అర్హత సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మంద శ్రీనివాస్, ఉపాధ్యాయులు జాగర్ల పవన్ కుమార్, సుంకరి సురేష్, నకుల్, పాఠశాల సిబ్బంది సైనిక స్కూల్ కు అర్హత సాధించిన విద్యార్థులకు మెమొంటోల్లు అందించి, సన్మానించి అభినందించారు. సైనిక స్కూల్ కు ఎంపిక అయిన విద్యార్థులు, సైనిక స్కూల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరి, ఉన్నత పదవులు చేపట్టి దేశానికి సేవ చేయాలన్నారు.

# స్పీకర్ పదవికి వన్నెతెచ్చిన మహనీయుడు దుద్దిళ్ళ శ్రీపాదరావు

## శ్రీపాదరావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ప్రతినిధి మార్చి 2 (నినాదం )**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం ఐడిఓసి ఆవరణలో శ్రీపాదరావు జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఇతర అధికారులతో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితమై, శాసనసభ స్పీకర్‌గా విశేష సేవలు అందించారని కొనియాడారు. సభ గౌరవ, మర్యాదలను కాపాడటంలో కీలకపాత్ర పోషించారన్నారు. శ్రీపాద రావు ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవ కరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, పలువురు జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన

# జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ ప్రతినిధులు

**కొత్తగూడెం, మార్చి2(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ ని జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, జిల్లాలో ధాన్యం కొనుగోలు, మిల్లింగ్ ప్రక్రియలు, రైతుల సమస్యలపై సమగ్ర చర్చ జరిపారు. జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, జిల్లాలోని రైస్ మిల్లర్ల తరపున నూతన కలెక్టర్ కి అభినందనలు తెలియజేస్తూ, రైతులకు న్యాయం జరిగే విధంగా, పారదర్శకంగా వ్యవస్థను నడిపించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, ఆనంద్, పల్లపోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లు కూడా హాజరై, నూతన కలెక్టర్ గారికి తమ మద్దతును తెలియజేశారు. జిల్లా అభివృద్ధి దిశగా కలెక్టర్ నాయకత్వంలో సమన్వయంతో ముందుకు సాగుతామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



# స్వగ్రామంలో విజయ్ దేవరకొండ రిసెప్షన్

**నాగర్ కర్నూల్ మార్చి 2 (నినాదం)**

నటుడు విజయ్ దేవరకొండ రష్మిక నూతన దంపతులు స్వగ్రామమైన బల్మూరు మండలం తుమ్మన్ పెట్ గ్రామానికి సోమవారం చేరుకున్నారు ఫామ్ హౌస్ నూతన గృహప్రవేశం సత్యనారాయణ స్వామి వ్రతంలో కుటుంబ సభ్యులతో కలిసి నూతన దంపతులు పాల్గొన్నారు. విజయ్ దేవరకొండ రష్మిక రిసెప్షన్ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రణాళిక సంఘం చైర్మన్ చిన్నారెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ పోతుగంటి రాములు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. విజయ్ దేవరకొండ తల్లిదండ్రుల కోరిక మేరకు స్వగ్రామంలో రిసెప్షన్ ఏర్పాటు చేశారు విజయ్ దేవరకొండ ను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభిమానులు తరలివచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరికి దావత్ ఏర్పాట్లు తగ్గకుండా భోజన సౌకర్యం కల్పించారు. అభిమానులందరికీ తలవంచి నమస్కారం చేస్తూ దంపతులు ఆశీర్వాదం తీసుకుంటూ వారిని ఉత్తేజపరిచారు. అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడుతూ. మా తల్లిదండ్రుల కోరిక మేరకు ముందుగా గ్రామంలో గృహ నిర్మాణం పూర్తి చేసి రిసెప్షన్ నిర్వహించడం జరిగిందన్నారు. మీ అభిమానానికి ధన్యవాదాలు అంటూ తమ ట్రస్టు ద్వారా అచ్చంపేట డివిజన్లోని 44 ప్రభుత్వ పాఠశాలలో 9 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు విడతల వారీగా జిల్లా రాష్ట్రాలకు కూడా ఈ కార్యక్రమాన్ని వ్యాప్తి చేస్తామన్నారు. మీ ఆదరాభిమానాలతో మొదటి పుట్టినరోజును ఇక్కడే జరుపుకున్నానని మీ అభిమానానికి చాలా సంతోషంగా ఉన్నానని తెలిపారు.







## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఆర్మూర్, మార్చి 2(నినాదం)**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని చేపూరు గ్రామ శివారు లో గల జాతీయ రహదారి పక్కనే గల క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సెమినార్ హాలులో, ఆర్మూర్ ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో క్షత్రియ కాలేజ్ విద్యార్థులకు ట్రాఫిక్ నియంత్రణ, నిబంధనలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన సదస్సు సోమవారం రోజున నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రఘుపతి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని విద్యార్థులకు సూచించారు. యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం మాత్రమే కాకుండా సమాజ భద్రత కోసం కూడా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

### వంటపాత్రల సరఫరాకు

# టెండర్ల ఆహ్వానం

## నాగర్ కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి



**నాగర్ కర్నూల్ మార్చి 2 (నినాదం)**

జిల్లాలో నిర్వహించబడుతున్న 28 ప్రభుత్వ బి.సి ప్రీ-మెట్రిక్ పోస్ట్-మెట్రిక్ వసతి గృహాలకు అవసరమైన 28 రకాల వంటపాత్రలు (ఇతర సామాగ్రి సరఫరా చేయుటకు, ప్రభుత్వ గుర్తింపు పొందిన చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ దరఖాస్తుదారులు రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) మొత్తాన్ని జిల్లా బీసీ అభివృద్ధి ఆఫీసర్ నాగర్ కర్నూల్ పేరుమీద డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జమ చేయాలి.

టెండర్ షెడ్యూల్ ఫారములు 04-03-2026 నుండి 09-03-2026 వరకు ప్రతి రోజు ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు జిల్లా బి.సి అభివృద్ధి అధికారి కార్యాలయం, నాగర్ కర్నూల్ వద్ద పొందవచ్చును.పూర్తి చేసిన టెండర్ దరఖాస్తులను 10-03-2026 న సాయంత్రం 4.00 గంటలలోగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీల్డ్ బాక్స్‌లో వేయాలి గడువు తర్వాత వచ్చిన టెండర్లు పరిగణించబడవు.

సమర్పించిన టెండర్లు 13-03-2026 న మధ్యాహ్నం 3.00 గంటలకు అదనపు కలెక్టర్ రెవెన్యూ చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్ కర్నూల్ సమక్షంలో తెరవబడునని ఆయన తెలిపారు.

ఈ టెండర్ ప్రక్రియను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నాగర్ కర్నూల్ పూర్తి అధికారము కలదు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా ఆదేశాల మేరకు టెండర్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలు తెలిపారు

# ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ప్రతినిధి మార్చి 2 (నినాదం))**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు వాటి పనితీరు, ఫ్లయింగ్, సెట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర వివరాలను పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు మరియు ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా ఇతర అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా సంబంధిత తపాలా కార్యాలయంకు పంపించాలన్నారు. అనంతరం పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వర్, పరీక్ష కేంద్రం ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# సేవా స్ఫూర్తితో ముందుకు

## 19వ డివిజన్‌లో అర్హులైన గర్భిణీలకు ఉచిత డెలివరీ సేవలు

### కార్పొరేటర్ డాక్టర్ స్వప్న శంకర్ నాయక్ సేవా దాతృత్వం

### న్యూ లైఫ్ హాస్పిటల్‌లో భూక్య వెన్నెలకు ఉచితంగా ఆపరేషన్

**కొత్తగూడెం, మార్చి2(నినాదం)**

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన గర్భిణీ స్త్రీలు సరైన వైద్యసేవలు పొందలేక ఇబ్బందులు పడకూడదనే మానవతా దృక్పథంతో 19వ డివిజన్ కార్పొరేటర్ స్వప్న శంకర్ నాయక్ ఉచిత డెలివరీ సేవల కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లి–శిశు ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సోమవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని న్యూ లైఫ్ హాస్పిటల్‌లో చిట్టి రామవరం తండాకు చెందిన భూక్య వెన్నెలకు పూర్తిగా ఉచితంగా సురక్షిత ప్రసవం నిర్వహించడం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టుగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆసుపత్రి ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి ఇది గొప్ప ఊరటగా మారింది. తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండేలా అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల మహిళలు, దినసరి కూలీలు, ఆర్థికంగా బలహీన వర్గాల గర్భిణీలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. డెలివరీ సమయంలో ఎవరూ ఆర్థిక భారంతో బాధపడకూడదనే సంకల్పంతో ఈ సేవలు కొనసాగిస్తామని తెలిపారు. "ప్రతి ఇంట్లో ఆరోగ్యవంతమైన శిశువు పుట్టాలి... ప్రతి తల్లి సురక్షితంగా ఉండాలి" అనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నామని స్వప్న శంకర్ నాయక్ పేర్కొన్నారు. అవసరమైన గర్భిణీలు ముందుగా సంప్రదించి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సమాజంలోని దాతలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. సేవే ధర్మం అన్న భావనతో ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, 19వ డివిజన్ ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకుని ఇతరులకు తెలియజేయాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు.

# డిప్యూటేషన్ ఉద్యోగులను వికే సీఎంకు తీసుకురావాలి

## కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజుకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మెమోరాండం

**కొత్తగూడెం, మార్చి2(నినాదం)**

జేవీఆర్ మరియు కిష్టారం ఓసీలలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లు మరియు ఇతర అన్ని డిజిగ్నేషన్ల ఉద్యోగులను వికే సిఎంకు తిరిగి తీసుకురావాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజుకు మెమోరాండం అందజేశారు. గతంలో కొత్తగూడెం ఏరియాలోని జీకే ఓసి మూతపడిన నేపథ్యంలో, వికే సిఎం ప్రారంభం అయ్యేంతవరకు తాత్కాలికంగా జేవీఆర్, కిష్టారం ఓసీలకు ఈపీ ఆపరేటర్లు మరియు ఇతర విభాగాల ఉద్యోగులను డిప్యూటేషన్‌పై పంపిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వికే సిఎం ప్రారంభమైన నేపథ్యంలో, డిప్యూటేషన్‌పై ఉన్న ఉద్యోగులను సీనియారిటీ ప్రాతిపదికన వికే సిఎంకు తిరిగి పిలిపించి విధుల్లో నియమించాలని సంఘం విజ్ఞప్తి చేసింది. డిప్యూటేషన్ కారణంగా ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోందని సంఘం నాయకులు తెలిపారు. స్థానిక ఉద్యోగులకు స్థానికంగానే విధులు కల్పించడం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడప రాజయ్య (వైస్ ప్రెసిడెంట్), సెంట్రల్ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, మాదాసి ఈశ్వర్, బోరింగ్ శంకర్, బూర్గుల రవికుమార్, తిరుపతయ్య, శేఖర్ రెడ్డి, ఓం ప్రకాష్, అశోక్, జోసఫ్, లక్ష్మణ్, రాజీరు తదితరులు పాల్గొన్నారు.





# పువ్వాడ ఉదయ్ నగర్‌లో డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలి

## పువ్వాడ నగర్ ఎస్సీ బీసీ కాలనీ లోని పేద ప్రజలకు న్యాయం చేయాలి

## ఖాళీ ప్లాటుకు ఇంటి నెంబర్ కేటాయించిన అధికారులపై చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కు వీర నారీమణుల ఆశయ సాధన సమితి వినతి

**ఖమ్మం, మార్చి 2 (నినాదం):**

జిల్లా కేంద్రమైన ఖమ్మం కు సమీపంలో గల రఘునాధ పాలెం మండలంలోని పువ్వల ఉదయ్ నగర్ లో జన వాసానికి కూత వేటు దూరంలో నిర్మాణం చేస్తున్న డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి ఎత్తివేయాలని , సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో నిర్మించాలని , అదే విధంగా పువ్వాడ ఉదయ నగర్ లోని ఎస్సీ బీసీ కాలనీ లోని పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై దృష్టి సారించి , పరిష్కరించాలని వీర నారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె పువ్వాడ ఉదయ నగర్ బాధితుల మహిళలతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామ ప్రజల ఆమోదం , తీర్మానం లేకుండా స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసే డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని , ప్రస్తుత నిర్మాణ స్థలం నుండి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో నిర్మించాలని కోరారు. వడ ఉదయ నగర్ లో గల ఎస్సీ బీసీ కాలనీలలో ఇందిరమ్మ గృహం పేరుతో కొంతమందికి కోయ చలక రెవెన్యూ పరిధిలో గల 19 2 సర్వే లో ఇందిరమ్మ గృహాలు ఇవ్వగా మరి కొంతమందికి రెండవ విడత కు పరిమితి విధించారు. గృహాలు పొందిన వారికి రేషన్ కార్డులు ,ఇంటి పన్ను లు , కరెంట్ మీటరు , ధ్రువీకరణ పత్రాలు అందజేశారని తెలిపారు. ఇలా ఉన్న నేపథ్యంలో రత్నకుమారి అనే మహిళ ఈ సర్వే పరిధిలో తన ప్రైవేట్ భూమి ఉందని , ఇది ప్రభుత్వ భూమి కాదని పేర్కొంటూ సదరు ఇందిరమ్మ లబ్దిదారులకు ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకుని నివసిస్తున్న వారికి నోటీసులు పంపిందని తెలిపారు. ఆమె పేర్కొంటున్న సదరు ఖాళీ స్థలం , ప్రభుత్వ భూమి కాగా పంచాయతీ అధికారులు ముఖ్యంగా కార్యదర్శి ఆ ఖాళీ స్థలం లో ఇల్లు ఉంటున్నట్లు ఇంటి నెంబర్ను ఇవ్వడం జరిగిందని చెప్పారు. కోర్టు నుండి నోటీసులు జారీ చేయడంతో పేద ప్రజలు ఆందోళన చెందుతున్నారని వారికి తగిన న్యాయం చేయాలని వినతి పత్రంలో వెల్లడించారు. అదేవిధంగా అతను ఖాళీ స్థలం కు ఇంటి నెంబర్ కేటాయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని , సదరు రత్నకుమారి అనే మహిళ పేర్కొన్న అంశం పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సదరు రత్నకుమారి విషయంపై పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ భూమి విషయంలో రఘునాధ పాలెం పోలీసులు సదరు రత్నాకుమారిని మహిళ వైపు నుంచి బాధిత మహిళలతో బెదిరింపు ధోరణితో మాట్లాడటం చేస్తున్నారని , సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం తగదని , కోర్టు పరిధిలో కేసు ఉండగా పోలీసులు అనవసరంగా ఈ అంశంలో తల దూర్చడం చట్టాన్ని అతిక్రమించడమేనని సి పి కు వివరంగా ఫిర్యాదు చేసామన్నారు. సదరు పోలీసులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరమన్నారు.త్వరితగతంగా సంబంధిత అధికారులతో సహా జిల్లా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి , సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బాధితులు భాగ్యమ్మ , సుభద్ర ,రంగమ్మ ,అలివేలు, మంగమ్మ, నాగేంద్ర ,సరోజినీ పాల్గొన్నారు.



# ఒత్తిడి వద్దు... ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకండి

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**గత ప్రశ్నాపత్రాలతో ప్రాక్టీస్ చేయండి**

**మెరుగైన ఫలితాలు సాధించండి**

**ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేసిన కలెక్టర్**

**భక్త రామదాసు కళాక్షేత్రంలో విద్యార్థులకు ఉత్సాహభరిత సందేశం**





**ఖమ్మం ప్రతినిధి మార్చి 2 (నినాదం)**

ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల కోసం ఖమ్మంలోని శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి జీవితం లో కీలక మలుపు అని పేర్కొన్నారు. పరీక్షలకు ఇంకా రెండు వారాల గడువు ఉన్నందున విద్యార్థులు మిగిలిన సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. భయపడి తే చదివింది కూడా మర్చిపోతా మని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. విద్యార్థులు గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలతో స్వీయ పరీక్షలు నిర్వహించుకోవాలని, ఎక్కువ ప్రాక్టీస్ టెస్టులు రాస్తే అంత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఒలింపిక్ క్రీడాకారులు ప్రతిరోజూ సాధన చేస్తారన్నట్టు విద్యార్థులు కూడా పునశ్చరణతో పాటు నిరంతర అభ్యాసం చేయా లని సూచించారు.తమకు బలహీనంగా ఉన్న సబ్జెక్టులను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పరీక్షల సమయంలో నిద్రలేమి వద్దని, రోజుకు కనీసం 6 నుంచి 7 గంటలపాటు నిద్ర అవసరమని చెప్పారు. ఎండలు పెరుగుతున్నం దున బయట ఆహారం తీసుకోవ ద్దని, ఎక్కువగా తిరగవద్దని, తగినంత మంచినీరు తాగాలని సూచించారు.అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్‌ను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశాఖ అధికా రిణి చైతన్య జైని, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరిని కలిసిన డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్

**కుత్బుల్లాపూర్, మార్చి 2 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సచివాలయంలో ఆయన చాంబర్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు దమ్మని శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ సచివాలయంలోని (సెక్రటేరియట్లో) తన ఛాంబర్ లో కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేసి ముందస్తు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జి.హెచ్.ఎం.సి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ప్రతిష్టతకు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి రంగయ్య, జి మధుసూదన్ రాజు, కూన నవీన్ కుమార్ గౌడ్, రాంబాబు, దినేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న కళ్యాణం కమనీయం

**కన్నుల పండుగగా భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు**







**కొల్చారం మార్చి 2 (నినాదం న్యూస్ )**

శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ వేడుకలు సోమవారం కమనీయంగా జరిగాయి. మండలంలోని పైతర గ్రామంలో కొలువుదీరిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ వేడుకలు మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో శివపార్వతుల కళ్యాణం గ్రామస్తుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకలకు రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి హాజరై లక్ష పుష్పార్చన, శివునికి పాలాభిషేకం, హోమం నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా శివపార్వతులను హనుమాన్ మందిరం నుంచి కళ్యాణ వేదిక పైకి డబ్బు సప్పుల మధ్య ఎదుర్కోలుగా తీసుకువచ్చి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఇందులో భాగంగా వధువు తరపున కళ్యాణ వేదికపై గ్రామానికి చెందిన ఇల్లు గారి రామకృష్ణారెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, శ్వేత దంపతులు కూర్చోగా వరుడు తరపున గ్రామ సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి, దివ్య దంపతులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు కనీ విని ఎరుగని రీతిలో ఆలయ అలంకరణ, రథోత్సవం అలంకరణ, శివపార్వతుల కళ్యాణ వేడుకలను ఉంగరంగ వైభవంగా గ్రామస్తుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పాటు ఇతర గ్రామాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలిరావడం సంతోషకరంగా ఉందన్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భాను ప్రకాష్ రెడ్డి, ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుమ్మరి శివకుమార్, సభ్యులు మాడబోయిన మల్లేశం, కుమ్మరి భూమయ్య, శేఖర్, రాజు, బోయిని నర్సింలు, అంతయ్య, శ్రీకాంత్ గౌడ్, సంతు, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో హోలీ వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం ) :**



కామారెడ్డి పట్టణంలోని నారాయణ పాఠశాలలో హోలీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, డీ జి ఎం వెంకట రమణారెడ్డి , ఏజీఎం శివాజి పటేల్ ప్రిన్సిపాల్ కిషోర్ లు మాట్లాడుతూ హోలీ పండుగ చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా ఈ వేడుకలు జరుపుకుంటామని అన్నారు.పిల్లలందురూ ఒకరినొకరికి రంగులు చల్లుకుంటూ అనందోత్సహాలతో గడిపారు .ఈ కార్యక్రమంలో ఏజీఎం శివాజి పటేల్, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



## కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా.. ప్రతి పాఠశాల మెరుగైన మధ్యాహ్నం భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి రూరల్, మార్చి 2(నినాదం)**

కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల విద్యార్థులకు మెరుగ్గా మధ్యాహ్నం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్న భోజనం అందించడంలో మంచి పని తీరు కనపరిచి రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం లో భాగంగా ఉత్తమ నిర్వహణ లో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో మధ్యాహ్న భోజనం ఉత్తమంగా నిర్వహిస్తున్న మూడు పాఠశాలలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు లభించగా,అందులో మన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కాచాపూర్ ఉందని,ఇది మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు అత్యుత్తమంగా ఎండిఎం నిర్వహణ జరగాలని కోరుతూ పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్.పీఎం షేక్,జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

## గోల్డెన్ ప్యాలెస్ హోటల్‌లో మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీ

**ఆహార నమూనాల సేకరణ.. ల్యాబ్‌కు తరలింపు**

**రాజేంద్రనగర్, మార్చి 2 (నినాదం)**



గోల్డెన్ ప్యాలెస్ హోటల్లో జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్ డిసి సమ్మయ్య , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్య రెడ్డి తో కలిసి ఆకస్మిక తనికి చేసి .ఆహార నమూనాల సేకరణ ల్యాబ్ కు తరలింపు . అత్తాపూర్ సర్కిల్–20 డిప్యూటీ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్య రెడ్డి నేతృత్వంలో సోమవారం హైదర్‌గూడలోని గోల్డెన్ ప్యాలెస్ హోటల్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పిల్లర్ నంబర్ 143 వద్ద ఉన్న హోటల్‌లో వంట గది నిర్వహణ, నిల్వ ఉంచిన పదార్థాలు నాణ్యత ప్రమాణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హోటల్‌లో వినియోగిస్తున్న పలు ఆహార నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు అధికారులు వెల్లడించారు. హోటల్‌లో శుభ్రత లోపించినా, కల్తీ పదార్థాలు వాడినా కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు.ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా హోటల్ యాజమాన్యంపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్య రెడ్డి తెలిపారు.ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది ఇతర ఆరోగ్య శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రుద్రాభిషేకం పూజలు చేసిన ఎస్సై, దంపతులు

**ఆర్మూర్, మార్చ్ 2 (నినాదం)**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల అతి ప్రసిద్ధిగాంచిన,అతి పురాతనమైన శివాలయంలో సోమవారం రోజున మోర్తాడ్ మండల ఎస్సె, బి. రాము సతి సమేతంగా శివాలయంలో వేద పండితులచే రుద్రాభిషేకం పూజలు మోర్తాడ్ ఎస్సె,బి. రాము దంపతులు నిర్వహించారు. మోటార్ శివాలయంలోని స్వయంభు లింగేశ్వరునికి మోర్తాడ్ ఎస్సె, రాము దంపతులు పంచామృత రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు స్వామివారికి నిర్వహించారు. స్వామివారికి ముందుగా పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమాలు కొనసాగించారు. ఈ సందర్భంగా వేద పండితులు మోర్తాడ్ ఎస్సె, దంపతులు పంచామృత రుద్రాభిషేకాలు నిర్వహించడం వల్ల సర్వేశ్వరుడు వారి కుటుంబానికి సదా రక్షగా ఉంటారని, ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారి కుటుంబానికి సర్వేశ్వరుడే వారికి సర్వం రక్షకుడని వేద పండితులు పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు







**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం):**

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవి కాలం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలు గుర్తించి, నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు యూరియా యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభమైన యూరియా బుకింగ్ యాప్ ద్వారా, ఇప్పటివరకు రైతులు, 1 లక్షా 60 వేల యూరియా బస్తాలు బుక్ చేసుకొని, 1 లక్షా 40 వేల యూరియా బస్తాలు తీసుకున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత మండలాల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. సీఎం కప్ పోటీలలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 13 కాంస్య పతకాలు కలిపి మొత్తం, 25 పతకాలు రావడం గర్వకారణం అని తెలిపారు. ఇందుకుగాను, అధికారులకు, కోచ్ లకు, క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన డిసిఓ నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా అధికారి మృతి చెందడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి, మార్చి 2 (నినాదం బ్యూరో)**



దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన & క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. దుద్దిళ్ల శ్రీపాద రావు 2మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్‌సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా పలు మార్లు సేవలందించారు. 1980లు మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారన్నారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు. 1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు, టి జి ఓ, టీఎన్జీఓల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు పొందినవారు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి





**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, మార్చ్ 2( నినాదం):**

సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కారుణ్య నియామకాలు పొందిన 18 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియామకాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ కారణాల వల్ల గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఏ స్థాయి ఉద్యోగమైనా బాధ్యతతో, క్రమశిక్షణతో నిర్వహించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 18 మందిలో 13 మందికి జూనియర్ అసిస్టెంట్, 4 మందికి ఆఫీస్ సబర్డినేట్, 1 వ్యక్తికి కామాటి పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలు అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, కలెక్టరేట్ ఏవో స్వాతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నవతరానికి ఆదర్శప్రాయులు.. స్ఫూర్తిప్రదాత శ్రీపాద రావు

**అర్జీ–2 ఆఫిషియేటింగ్ జీఎం మాలోత్ రాముడు**

**యైటింక్లయిన్ కాలనీ, మార్చి 2 (నినాదం):**





ప్రజల నుంచి నాయకునిగా ఎదిగిన వ్యక్తి, అజాత శత్రువు స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు అని, ఆయన నవతరానికి ఆదర్శప్రాయులని రామగుండం రీజియన్–2 ఏరియా అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ మాలోతు రాముడు అన్నారు. సోమవారం జీఎం ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీపాద రావు జయంతి వేడుకలు అయన ముఖ్య అతిధిగా హాజరై పాల్గొని తోటి అధికారులు ఉద్యోగులతో కలిసి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీపాదరావు అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా వివిధ పదవుల్లో సేవలందించారని పేర్కొన్నారు. 1983 సంవత్సరం నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేసినట్లు గుర్తుచేశారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన మహనీయుడిగా, రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా ఆయన పేరు నిలిచిపోయిందని తెలిపారు. అయనను స్ఫూర్తిగా తీసుకోని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, వివిధ విభాగాల అధికారులు సంజీవ్, బంధోపాధ్యాయ, ప్రతాపగిరి రాజు, వంశీధర్, వినయ్ సాగర్, అశ్విని, శిరీష, జియం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీ మహేందర్, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం






# మజ్జిగ ఎక్కువగా తాగుతున్నారా?

ఎవరు-ఎలా, ఎంత తీసుకోవాలో తెలియకపోతే జరిగేది ఇదే!

**వేసవిలో**
వాత రకం ఉన్నవారు మజ్జిగను ఎలా తాగాలి? : వాత స్వభావం ఉన్నవారు నేరుగా చల్లని మజ్జిగ తాగే బదులు 1 చిటికెడు ఉప్పు కలిపి మజ్జిగ తాగాలి. ఇలా చేయడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. తరచుగా మజ్జిగ తాగిన వెంటనే టాయిలెట్‌కు వెళతారు.
ఉప్పు లేదా నల్ల ఉప్పుతో మజ్జిగ తాగడం వల్ల తరచూ మూత్రానికి వెళ్లే వారికి సమస్య తగ్గుతుంది. ఇలా చేస్తే జీర్ణక్రియ బలంగా ఉంటుంది. సరిగ్గా తీసుకుంటే, వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలను సమతుల్యం చేయడంలో మజ్జిగ ప్రయోజనకరంగా ఉంటుంది.



**పిత్త స్వభావం ఉన్నవారు మజ్జిగను ఎలా తాగాలి?:**

పిత్త స్వభావం ఉన్నవారు చిటికెడు గ్రాన్యులేటెడ్ చక్కెరతో కలిపి మజ్జిగ తాగాలి. పిత్తాశయ రాళ్ళు శరీరంలో వేడిని సృష్టిస్తాయి. వాపు, ఆమ్లత్వాన్ని కలిగిస్తాయి. మజ్జిగ, గ్రాన్యులేటెడ్ చక్కెర మిశ్రమం శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది.

**కఫ స్వభావం ఉన్నవారు మజ్జిగను ఎలా తాగాలి?:**

కఫ స్వభావం ఉన్నవారు మజ్జిగలో చిటికెడు సుంతను కలిపి తాగాలి. ఇది మజ్జిగ తాగిన వెంటనే కఫం బయటకు రాకుండా చేస్తుంది. గొంతు నొప్పి, ముక్కు మూసుకుపోవడం వంటి సమస్యలు తలెత్తవు, జీర్ణక్రియ మందగించదు.

ఆయుర్వేదం ప్రకారం, ఏదైనా పానీయం లేదా ఆహార పదార్థం, ప్రభావం ఏ వ్యక్తిపైనా ఒకేలా ఉండదు. సరిగ్గా తీసుకుంటే, ఏదైనా ఆహార పదార్థం ఔషధంలా పనిచేస్తుంది. అందువల్ల, శరీర లోపాలు, ధోరణులను దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా ఇది జీర్ణక్రియను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

# ఇది తిన్నారంటే పుష్కలమైన ఆరోగ్యం..

## మతిపోగొట్టే హెల్త్ బెనిఫిట్స్ తెలిస్తే..



ముల్లంగిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. జలుబు, ఫ్లూ వంటి సాధారణ శీతాకాలపు అనారోగ్యాల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది.
అధిక ఫైబర్ కంటెంట్ మంచి జీర్ణశక్తిని ఇస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. భారీ శీతాకాలపు ఆహారాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరానికి అవసరమైన విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది.
ముల్లంగి టాక్సిన్లు బయటకు పంపడంలో సహాయపడేలా చేస్తుంది. సహజ నిర్విషీకరణ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కాలేయం, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముల్లంగిలో అధిక నీటి శాతం చర్మాన్ని తేమగా ఉంచుతుంది. ఇది చలికాలంలో తరచుగా కనిపించే పొడిబారడం, నిర్జీవంగా ఉండటాన్ని తగ్గిస్తుంది.

క్యాలరీలలో తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ముల్లంగి ఎక్కువ కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. అనవసరమైన స్నాకింగ్ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ముల్లంగి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది మధుమేహం ఉన్నవారికి శీతాకాలపు కూరగాయగా ఉపయోగపడుతుంది.

ముల్లంగిలోని సహజ లక్షణాలు శ్లేష్మాన్ని తొలగించడానికి, శ్వాసను సులభతరం చేయడానికి సహాయపడతాయి. ఇది శీతాకాలానికి సంబంధించిన శ్వాసకోశ అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ముల్లంగిలోని పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యకరమైన రక్తపోటు స్థాయిలకు, మొత్తం గుండె పనితీరుకు మద్దతు ఇస్తాయి.

ముల్లంగిలో ఎముకల బలాన్ని పెంచే, చలికాలంలో శక్తి స్థాయిలను నిర్వహించడానికి సహాయపడే ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ముల్లంగిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శీతాకాలంలో సాధారణంగా వచ్చే కీళ్ల నొప్పులు, శరీర నొప్పులను తగ్గించవచ్చు. ముల్లంగి తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాబట్టి సలాడ్లు, పరోటాలు, కూరల్లో దీన్ని తరచుగా చేర్చుకోవడం మంచిది.

# దూరవాణి ఆవిష్కర్త గ్రాహంబెల్

## నేడు ప్రపంచ వినికిడి దినోత్సవం




వినికిడి గురించి మానవాళికి ప్రచారం కలిగించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ టెలిఫోన్ ను కనుగొన్న గ్రాహంబెల్ జన్మదినాన్ని ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007, 3న ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 2016కు ముందు దీనిని అంతర్జాతీయ చెవి సంరక్షణ దినోత్సవం అని పిలిచే వారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంధత్వం, చెవుడు నివారణ కార్యాలయం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలెగ్జాండర్ గ్రాహంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర, ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహంబెల్ స్కాట్లాండులోని ఎడిన్‌బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847వ సంవత్సరంలో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్. గ్రాహంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా గ్రాహంబెల్ కు ఆ రోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహంబెల్ 12 ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు.

తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు.

బెల్‌లోని విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు.




ఇలా కనిపెట్టినదే టెలిఫోను. దీనిని 1876 రూపొందించిన గ్రాహంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలో ఉన్న వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.



గ్రహంబెల్ ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూనికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు.

1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం ప్రధానం చేసే వోల్టా పురస్కారాన్ని గెలుచుకున్నాడు. దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు).

తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి కారణంగానే 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## మార్కెట్లకు యుద్ధ భయాలు..
# భారీ నష్టాలతో ముగిసిన సూచీలు



**ముంబయి:** దేశీయ మార్కెట్లు సోమవారం కుప్పకూలాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, భగ్గుమన్న చమురు ధరలు సూచీలను కుదిపేశాయి. ఫలితంగా నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా పతనమవ్వగా.. నిఫ్టీ 25వేల మార్క్‌ను కోల్పోయింది.

**ఆద్యంతం ఒడుదొడుకులే..**
యుద్ధ భయాలతో సోమవారం ట్రేడింగ్ మొదలవ్వగానే సూచీలు కుదేలయ్యాయి. క్రితం సెషన్ ముగింపు (81,287.19)తో పోలిస్తే సెన్సెక్స్ దాదాపు 2700 పాయింట్లు పతనమై 78,543.73 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత సూచీ కాస్త కోలుకున్నప్పటికీ.. నష్టాల నుంచి బయటపడలేకపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1048.34 పాయింట్ల నష్టంతో 80,238.85 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 24,603-24,989 పాయింట్ల మధ్య కదలాడింది. చివరకు 312.95 పాయింట్లు కుంగి 24,865.70 వద్ద ముగిసింది. డాలంతో రూపాయి మారకం విలువ 44 పైసలు క్షీణించి 91.52గా స్థిరపడింది.

**భారత్‌కు చమురు ముప్పు ఎంత?**
నిఫ్టీలో ఎల్ అండ్ టీ, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్ ప్యాసెంజర్ వెహికల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, ఓఎన్జీసీ, డాక్టర్ రెడ్డీస్, హిందాల్కో షేర్లు లాభపడ్డాయి. లోహ రంగం మినహా అన్ని రంగాల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆటో, చమురు రంగ సూచీలు 2శాతం మేర పతనమయ్యాయి.

# భగ్గుమన్న చమురు ధరలు..

## ఒక డాలర్ పెరిగితే భారత్‌పై భారమెంతో తెలుసా..?

నినాదం మార్కెట్

పశ్చిమాసియాలో ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. అంతర్జాతీయ చమురు రవాణాకు కీలకమైన హర్ముజ్ జలసంధి లో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు 10 శాతం మేర పెరిగాయి.

సోమవారం మార్కెట్లు ప్రారంభమైన సమయంలో ఇంటర్‌కాంటినెంటల్ ఎక్స్ఛేంజీలో బ్రెంట్ క్రూడ్ ఏప్రిల్ కాంట్రాక్ట్ ఒక బ్యారెల్‌కు 10 శాతం పెరిగి 81.87 డాలర్ల గరిష్ఠానికి చేరింది. ఫ్యూచర్స్‌లో బ్రెంట్ క్రూడ్ 13 శాతం పెరిగి 82.37 డాలర్లకు పెరిగింది. 2025 జనవరి తర్వాత ఇదే అత్యధికస్థాయి. ఆదివారం కూడా ఇజ్రాయెల్ దాడులు చేయడంతో ఇరాన్ భారీగా క్షిపణులు ప్రయోగించింది . గల్ఫ్ తీరంలో మూడు చమురు ట్యాంకర్లను దెబ్బతీశామని ఇరాన్ అధికారులు వెల్లడించారు. దీంతో చమురు రవాణా నిలిచిపోతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**మన దగ్గర సరిపడా నిల్వలు ఉన్నాయా?**
ఒమన్-ఇరాన్ మధ్య ఇరుకుగా ఉండే సముద్ర మార్గమే హర్ముజ్ జల సంధి. సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఖతార్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి వివిధ దేశాలకు ఈ మార్గంలోనే ప్రపంచం వినియోగిస్తోన్న చమురులో 20 శాతం దిగుమతి



అవుతోంది. ప్రపంచ దేశాలు వినియోగించే ఎల్ఎన్‌జీ (ద్రవరూప సహజ వాయువు) లోనూ 20% ఇక్కడినుంచే సరఫరా జరుగుతోంది. ఇదిలాఉంటే.. భౌగోళిక - రాజకీయ ఒడుదొడుకులు ఎదురైనప్పుడు భారత ఇంధన అవసరాలను తీర్చడానికి దేశంలోని వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు 74 రోజుల పాటు సరిపోతాయని గతంలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి వెల్లడించిన సంగతి తెలిసిందే

ప్రపంచంలో అతిపెద్ద చమురు కొనుగోలుదారుల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. రోజుకు 5.5 మిలియన్ల బ్యారెళ్ల మేర వినియోగిస్తోంది. అందులో 1.5-2 మిలియన్ల మేర ఈ జలసంధి నుంచే సరఫరా అవుతోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు తగ్గించడంతో ఇప్పుడు పశ్చిమాసియా ప్రత్యామ్నాయంగా మారింది. బ్రెంట్ క్రూడ్ ధర ఒక డాలర్ పెరిగినా.. ఒక ఏడాదికి ప్రభుత్వం రూ.13వేల కోట్లు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. గతేడాది 160 బిలియన్ డాలర్ల మేర చమురును భారత్ దిగుమతి చేసుకుంది.

## వెండి నుంచి మట్టివరకు

# ట్రెడిషనల్ పాత్రల్లో వంటల ఆరోగ్య రహస్యాలు

**భారతదేశంలో పూర్వం నుండి రాగి, వెండి, ఇత్తడి, కంచు, ఇనుము, ఇంకా మట్టి పాత్రలు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.. నేడు ఉక్కు, ప్లాస్టిక్ పాత్రలు ప్రతిచోటా ఉన్నప్పటికీ సాంప్రదాయ లోహ పాత్రల ప్రాముఖ్యత తగ్గలేదు. పైగా ప్రస్తుతం ప్రజలు సహజ, ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు తిరిగి ప్రయాణం మొదలుపెట్టారు. దీంతో ఆయా పాత్రలపై ఆసక్తి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. రాగి పాత్రలో ఉంచిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగే అలవాటు ఇప్పటికీ చాలా ఇళ్లలో కనిపిస్తుంది. రాగిని సహజ క్రిమినాశక లక్షణాలు కలిగిన లోహంగా పరిగణిస్తారు. ఇది నీటిలోని కొన్ని సూక్ష్మజీవులను ప్రభావితం చేస్తుంది.**



**రాగి పాత్రలు:**
అలాగే, రాగి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మం మెరుపును పెంచడంలో సహాయపడుతుంది. రాగి శోథ నిరోధక లక్షణాలు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, రాగి పాత్రలోని నీటిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. ఎక్కువసేపు నిల్వ చేయకూడదు. ఇతరాత్ర జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.

**వెండి పాత్రలు:**
మన సంప్రదాయంలో వెండి పాత్రలకు కూడా ప్రత్యేక స్థానం ఉంది. చిన్న పిల్లలకు వెండి గిన్నెలతో తినిపించే ఆచారం గతంలో ప్రబలంగా ఉండేది. వెండి ప్రకృతిలో చల్లదనాన్ని కలిగి ఉంటుందని నమ్ముతారు. కాబట్టి, ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. వెండికి క్రిమినాశక లక్షణాలు కూడా ఉన్నాయని చెబుతారు. వేసవిలో వెండి గ్లాసు నుండి నీళ్లు తాగడం లేదా వెండి పాత్రలో ఆహారం తినడం శరీరానికి ప్రయోజనకరం. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**కంచు పాత్రలు:**
గతంలో ఇత్తడి, కంచు పాత్రలు కూడా విస్తృతంగా ఉపయోగించబడ్డాయి. ఇత్తడి అనేది రాగి, జింక్ మిశ్రమం. బ్యాక్టీరియా పెరుగుదల రేటు చాలా తక్కువగా ఉంటుంది. కాంస్య అనేది రాగి, తగరం మిశ్ర. ఆయుర్వేదం ప్రకారం, కాంస్య పాత్రల నుండి ఆహారం తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీర లోపాలు తగ్గుతాయి. అయితే, ఈ పాత్రలలో ఆమ్ల ఆహారాలను ఎక్కువసేపు ఉంచడం సరైనది కాదు. అలాగే, వాటిని సరిగ్గా శుభ్రం చేయాలి.


**మట్టి కుండలు:**
ఇకపోతే, మట్టి కుండలు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. మట్టి కుండలలో ఉంచిన నీరు సహజంగా చల్లగా ఉంటుంది. ఎందుకంటే మట్టిలోని సూక్ష్మ రంధ్రాల ద్వారా నీరు ఆవిరై చల్లబడుతుంది. ప్లాస్టిక్‌తో పోలిస్తే మట్టి కుండలు సురక్షితమైనవి. పర్యావరణ అనుకూలమైన ఎంపిక.


**ఐరన్ పాత్రలు:**
అలాగే, ఇనుప పాత్రలలో వండిన ఆహారం శరీరం ఇనుమును గ్రహించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా తక్కువ హిమోగ్లోబిన్ ఉన్నవారికి ఇనుప పాత్రలలో వండిన ఆహారం ఉపయోగకరంగా ఉంటుంది. అందువల్ల, ప్లాస్టిక్ పాత్రల కంటే సాంప్రదాయ పాత్రలను ఉపయోగించడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది.

## చికెన్.. గుడ్డు..

# బాడీకి ఏది ఎక్కువ బలాన్ని ఇస్తుంది..?

అసలు విషయం తెలిస్తే అవాక్కే..





**ఎవరికి ఎంత ప్రోటీన్ అవసరం?:**
సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తి తన శరీర బరువులో ప్రతి కిలోకు 0.8 గ్రాముల నుండి 1 గ్రాము వరకు ప్రోటీన్ తీసుకోవాలి. అంటే మీరు 60 కిలోల బరువు ఉంటే రోజుకు 48 నుండి 60 గ్రాముల ప్రోటీన్ అవసరం.అదే వ్యాయామం చేసే వారికైతే ఈ అవసరం ఇంకా ఎక్కువగా ఉంటుంది.

ప్రోటీన్ లభ్యత విషయానికి వస్తే చికెన్, గుడ్లు బెస్ట్ ఆప్షన్స్. 100 గ్రాముల లీన్ చికెన్ ముక్కలో 25 నుండి 27 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. దీనికి సమానమైన ప్రోటీన్ పొందాలంటే దాదాపు 4 పెద్ద గుడ్లు తినాల్సి ఉంటుంది. ఎందుకంటే ఒక 50 గ్రాముల గుడ్డులో 6 నుండి 7 గ్రాముల ప్రోటీన్ మాత్రమే ఉంటుంది. ప్రోటీన్ పరిమాణం పరంగా చూస్తే చికెన్ అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, పోషకాల విషయంలో ఒక చిన్న ట్విస్ట్ ఉంది.

విటమిన్లు, మినరల్స్ పరంగా చూస్తే.. చికెన్‌లో పాస్పరస్, సెలీనియం, విటమిన్ దీ3 అధికంగా ఉంటాయి. మరోవైపు గుడ్లలో ఐరన్, జింక్, రాగి, సెలీనియం, విటమిన్ ఇ, దీ12 వంటి విభిన్న పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేవలం ప్రోటీన్ మాత్రమే కాకుండా శరీరానికి అవసరమైన ఇతర సూక్ష్మ పోషకాలను అందించడంలో గుడ్లు ముందుంటాయి. అంతేకాకుండా గుడ్లు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే బడ్జెట్ ఫ్రెండ్లీ ఆహారం.

బరువు తగ్గాలనే లక్ష్యం ఉన్నవారికి చర్మం లేని లీన్ చికెన్ అద్భుతమైన ఎంపిక. ఇందులో కొవ్వు తక్కువగా ఉండి ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది తిన్న తర్వాత ఎక్కువ సేపు ఆకలి వేయదు. ఫలితంగా కేలరీల వినియోగం తగ్గి బరువు నియంత్రణలో ఉంటుంది.




మీకు కేవలం ప్రోటీన్ మాత్రమే ప్రధానం అయితే చికెన్ బెస్ట్. అయితే చికెన్ తినేటప్పుడు పప్పుధాన్యాలు, పాల ఉత్పత్తులు కూడా తీసుకుంటే ప్రోటీన్ గ్రహణ శక్తి పెరుగుతుంది. ప్రోటీన్‌తో పాటు విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా కావాలనుకుంటే గుడ్లు మేలు. మీకు ఎలాంటి అలెర్జీలు లేకపోతే మీ డైట్‌లో ఈ రెండింటినీ సమతుల్యంగా చేర్చుకోవడం ఉత్తమం. మీ శరీర అవసరాలను బట్టి సరైన నిర్ణయం తీసుకోండి.

# నినాదం సీఈవోను కలిసిన కాంగ్రెస్ నేతలు

**ఇల్లంతకుంట నవమికి రావాలని ఆహ్వానం**



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం):** నినాదం దినపత్రిక సీఈవో పూసాల మోహన్‌ను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, స్వర్గీయ దుదిల్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా శిల్పారామంలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన మోహన్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట సీతారామ చంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. దీనిపై మోహన్ సానుకూలంగా స్పందిస్తూ, తప్పకుండా వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకుంటానని తెలిపినట్లు పేర్కొన్నారు. చిత్రంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, రాష్ట్ర ఫిషరీస్ కాంగ్రెస్ కార్యదర్శి పింగళి రాజేష్, కాంగ్రెస్ నాయకులు అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సందీప్, ఇల్లంతకుంట మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పసునూటి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# సభా సంస్కృతికి కంచుకోట శ్రీపాదరావు

**అడ్లూరి నీరాజనం**



**ధర్మపురి మార్చి 2(నినాదం):** ప్రజాస్వామ్య విలువలపై రాజీ లేని ధీటైన వ్యక్తిత్వంతో నేడు కనిపించని సభా సంస్కృతికి ప్రతీకగా నిలిచి విలువల రాజకీయాలకు మార్గదర్శిగా నేటి నేతలకు ఆదర్శప్రతీకగా నిలిచిన శ్రీపాదరావు సేవలు మరువలేనివని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. ధర్మపురి పట్టణంలో నిర్వహించిన శ్రీపాదరావు 89వ జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసి ఆ పదవికి దేశవ్యాప్తంగా గౌరవం తీసుకువచ్చిన మహానేత స్వర్గీయ శ్రీపాదరావు అని పేర్కొన్నారు.

**సామాన్య కుటుంబం నుంచి శాసనసభ స్పీకర్ దాకా...**

"సామాన్య కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవిని అలంకరించడం చిన్న విషయం కాదు" అని మంత్రి పేర్కొన్నారు. స్పీకర్‌గా ఉన్న సమయంలో అధికారప్రతిపక్షాల మధ్య సమతౌల్యం పాటిస్తూ సభా గౌరవాన్ని కాపాడారని అన్నారు. ప్రతిపక్ష నేతలకు సైతం సముచిత సమయం ఇచ్చి ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిన శ్రీపాదరావు సేవలు తరతరాలకు ఆదర్శం అని కొనియాడారు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీపాదరావు అండగా నిలిచారని మంత్రి తెలిపారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, కట్టుబాటు మరువలేనివని పేర్కొన్నారు.

**తండ్రికి తగ్గ తనయుడు**

తండ్రి అడుగుజాడల్లోనే రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాజకీయాల్లో రాణిస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తనలాంటి సామాన్య కార్యకర్తను రాష్ట్ర క్యాబినెట్‌లో చోటు కల్పించడంలో శ్రీధర్ బాబు పాత్ర కీలకమని స్పష్టం చేశారు. ధర్మపురితో శ్రీపాదరావుకు ఉన్న అనుబంధం నేటికీ కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనభట్ల దినేష్, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజు, వైస్ చైర్మన్ ఇందారం రామన్నతో పాటు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

**నిజాయితీగా పనిచేసే అధికారులకు పూర్తి రక్షణ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి నోటీసులు జారీ చేయాలి**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, మార్చి 2(నినాదం):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్‌లో మార్పులు తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతో కలిసి ఎంపీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఇళ్ల నిర్మాణ అనుమతుల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టడం, లంచాలు డిమాండ్ చేయడం, బ్రోకర్ల ద్వారా వ్యవహరించడం ఇకపై సహించబోమని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నిజాయితీగా పనిచేసే అధికారులకు పూర్తి స్వేచ్ఛ, రక్షణ ఉంటుందని తెలిపారు. అయితే అవినీతికి పాల్పడితే ఎవరినీ ఉపేక్షించబోమని కఠినంగా హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై ఉన్న అవినీతి ముద్రను తొలగించి, ఇంటి నిర్మాణ అనుమతులు సులభంగా లభించే విధంగా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు నిబంధనలు వివరించి, వేగంగా అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే కూల్చివేత చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, పారిశుద్ధ్య విభాగాల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించి సమన్వయం పెంచాలని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లు ఉండవని, ప్రజలకు సులభ సేవలందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కరీంనగర్‌లో నెలరోజుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని, రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే విధంగా టౌన్ ప్లానింగ్ వ్యవస్థను రూపుదిద్దాలని అధికారులను ఆదేశించారు. నగరానికి ప్రతిష్ఠాత్మకంగా నిలిచే అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సమర్పించాలని, అవసరమైన నిధులు సమీకరించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే త్వరలోనే అటల్ క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఆసుపత్రులు, మార్కెట్ ప్రాంతాల్లో పేదలకు పోషకాహారంతో కూడిన భోజనం అందించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డూప్యూటీ మేయర్ సునీల్ రావు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల యోగక్షేమాలపై ప్రత్యేక దృష్టి

**ధర్మపురి మార్చి 2( నినాదం ):** పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపధ్యంలో అక్కడ ఉన్న భారతీయులు, ముఖ్యంగా జగిత్యాల జిల్లా వాసులు ధైర్యంగా ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వారి భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, కేంద్రంతో నిరంతరం సంప్రదిస్తుందని తెలిపారు. అక్కడున్న వారు తమ యోగక్షేమాలను ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు, అధికారులకు తెలియజేయాలని సూచించారు. నిరంతర సమీక్షల ద్వారా తెలంగాణ పౌరులకు అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్‌అమెరికా దాడులతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్న వేళ మంత్రి జిల్లా వాసులకు ధైర్యం చెప్పారు. పరిస్థితిని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిశితంగా గమనిస్తున్నాయని అన్నారు. ఉపాధి కోసం జగిత్యాల జిల్లా నుంచి పలువురు ఇరాన్‌కు వలస వెళ్లిన విషయం తెలిసిందే. వారి యోగక్షేమాలపై ప్రభుత్వం



అప్రమత్తంగా ఉందని కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని వెల్లడించారు.

**ప్రత్యేక సెల్ ఏర్పాటు డిమాండ్**

ఇరాన్‌లో ఉన్న భారతీయుల భద్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న కోరినట్లు మంత్రి తెలిపారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల వివరాలు సేకరించి, అవసరమైన సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

**వదంతులకు లొంగొద్దు**

ప్రస్తుతం పరిస్థితులపై సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానెల్స్ లో వస్తున్న వదంతులను నమ్మవద్దని మంత్రి హెచ్చరించారు. అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సూచించారు. ఇరాన్‌లో ఉన్న వారు తమ యోగక్షేమాలను కుటుంబ సభ్యులకు, ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి భారతీయుడి ప్రాణ భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి ధైర్యం చెప్పారు.

# రంజాన్ నేపథ్యంలో ఎల్ఎల్‌బి పరీక్షలు వాయిదా వేయాలి

**ఉపవాస దినాల్లో మధ్యాహ్నం పరీక్షల నిర్వహణ విద్యార్థులకు ఇబ్బంది అని విజ్ఞప్తి**

**కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్**



**కరీంనగర్, మర్చి 2(నినాదం):** ఈ నెల 5 నుండి 13 వరకు నిర్వహించాల్సిన ఎల్ఎల్‌బీ ఐదో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ సతీష్ కుమార్కు వినతి పత్రం సమర్పించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు కొనసాగుతున్నందున మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం ఉపవాసంలో ఉన్న విద్యార్థులకు ఇబ్బందిగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ పరీక్షా కేంద్రాలకు జిల్లాలోనే కాకుండా పక్క జిల్లాలు, దూర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు రావాల్సి ఉంటుందని తెలిపారు. ఎండ తీవ్రతతో పాటు ఉపవాసంలో ప్రయాణం చేయడం కష్టసాధ్యమని వివరించారు. అందువల్ల పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలని, అలాగే ఈ నెల 20 తర్వాత తేదీలను ఖరారు చేయాలని రిజిస్ట్రార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లయీఖ్ ఖాద్రీ, మొహమ్మద్ కలిమొద్దీన్, మొహమ్మద్ సలీం, అబ్దుల్ బారీ, ఎం.డి. బషీర్, ఆరిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం ప్రారంభం

**ఘనంగా అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభించిన ప్రజాప్రతినిధులు**



**కరీంనగర్, మర్చి 2(నినాదం):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్న మెగా క్రీడోత్సవాల్లో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రేరణతో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025,26 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ నగర పాలక సంస్థ మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించగా, 41వ డివిజన్ కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్, 43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి, 10వ డివిజన్ కార్పొరేటర్ సాగాని కొమురయ్య, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్, 37వ డివిజన్ కార్పొరేటర్ కె.ఏపిపి చంద్ర పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు,పుప్పాల రఘు, అడిశేర్ల రాజు, కార్యకర్తలు, క్రీడాకారులు కార్యక్రమానికి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో కరీంనగర్ అభివృద్ధికి కృషి చేయాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసిన జర్నలిస్టు సమాఖ్య ప్రతినిధులు**



**కరీంనగర్, మర్చి 2(నినాదం):** కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సమాఖ్య (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర సహకార సమన్వయకర్త, జిల్లా కార్యదర్శి కుతాడి బాపురావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సమాఖ్య డైరీను కలెక్టర్‌కు అందజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# కార్మికులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**స్వచ్ఛ భారత్‌లో జమ్మికుంటను మొదటి స్థానంలో నిలపాలి**

**కార్మికులతో మాట మంతి జరిపిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్**



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చైర్మన్ ప్రశాంత్ కుమార్ తనదైన శైలిలో విస్తృత పర్యటనలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా తన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం ఉదయం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనులను పరిశీలించడానికి పట్టణంలోని ఆర్ఓబి బ్రిడ్జి మీదకి చేరుకున్నారు. కార్మికులతో కాసేపు మాట్లాడి తమకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతయుతంగా చేయాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రహదారిపై పను లు చేస్తున్నప్పుడు బాధ్యతగా చేయాలని రోడ్డుపై వచ్చే వాహనా లను గమనిస్తూ మీరు ప్రమాదాలకు గురికాకుండా పని పూర్తి చేయాలని తెలిపారు. పనిచేసే సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న భారీ నష్టం వాటిల్లుతుందని మీ సంపూర్ణ ఆరోగ్యమే మా బాధ్యత అని అన్నారు. స్వచ్ భారత్ లో జమ్మికుంటలో ప్రథమ స్థానంలో ఉంచుదాం. పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా జమ్మికుంట పట్టణాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంటను నెంబర్ వన్ స్థానంలో తీర్చిదిద్దడానికి కార్మికుల సహాయ సహకారాలు మరువలేనివని వారి సేవలతోనే మున్సిపాలిటీ పేరు వస్తుందని ప్రశాంత్ కుమార్ తెలిపారు. అంతేకాకుండా పట్టణ ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందితో సహకరించాలని చెత్తను ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించే విధం గా చర్యలు తీసుకోవాలని సూచించారు. మీ సహకారంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుం దని వ్యాపారస్తులు ట్రాఫిక్ ఇబ్బం ది కలగకుండా తమ షాపుల ముందు పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని చైర్మన్ తెలిపారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకువస్తే వాటిపై అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తానని ప్రతి ఒక్కరూ మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# అన్నపూర్ణ సేవా సమితి సేవలు అభినందనీయం

**-నిత్యాన్నదానం ఒక మహత్తరమైన కార్యక్రమం**

**-జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్‌కుమార్**





**జమ్మికుంట, మార్చి 2 (నినాదం):** జ మ్మి కుం ట పట్టణంలోని అతి పురాతనమైన విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి లో అన్నపూర్ణ సేవా సమితి ఆ ధ్వ ర్యం లో జరుగుతున్న నిత్య అన్నదానంలో భాగంగా సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్ ) జమ్మికుంట వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో లోటస్ డయాగ్నిక్ సెంటర్ అధినేతలైన రావికంటి బాబయ్య దంపతులు డాక్టర్ మురళి దంపతుల సహాయ సహకారాలతో అన్న ప్రసాదం తీసుకునే భక్తులందరికి స్టీల్ ప్లేట్లు అందించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రతిరోజు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వందల మంది నిరుపేదలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఒక పూట అన్నం పెట్టడమే కష్టంగా మారిన ఈ రోజుల్లో ప్రతిరోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో దాతల సహకారంతో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య అన్నదానం చేయడం వారి నిబద్ధతకు నిదర్శనమని వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ నిత్య అన్నదాన కార్యక్రమానికి నేను మీకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించాలని మీకు అందుబాటులో ఉంటానని పేద ప్రజలకు సేవ చేసే విషయంలో తన వంతు సహాయం అందిస్తారని వారికి హామీ ఇచ్చారు. ఇలాంటి మహత్తరమైన కార్యక్రమానికి సహకరిస్తున్న జమ్మికుంట వ్యాపారస్తులకు దాతలకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ప్రముఖ వ్యాపారి బచ్చు భాస్కర్ వార్డు కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్ మాచర్ల రాజు దిడ్డి రామ్మోహన్ మొలుగూరి సదయ్య గూడెం సారంగపాణి పర్లపల్లి నాగరాజు పింగళి రాకేష్ సాయిని రవి సలీం పోరండ్ల శ్రవణ్ తో పాటు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**చేవెళ్ల మర్చి 02 (నినాదం):-** చేవెళ్ల మండల పరిధి గొల్ల గూడ గ్రామంలోని 2వ వార్డులో హెచ్ ఎండీఏ నిధులు రూ.10 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ చెవుల నిర్మలనర్సిం హులు స్థా నిక నేతలతో కలిసి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్య లు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్‌లోనూ రక్తదానం... సేవకు సాటి లేదు..!





**మెట్‌పల్లి, మార్చి 2 (నినాదం):** పవిత్ర రంజాన్ ఉ పవాస దీక్షలో ఉండి కూడా సేవాభావంతో ముందు కొచ్చిన మెట్‌పల్లి పట్టణానికి చెందిన నినాదం దిన పత్రిక రిపోర్టర్ మ హమ్మద్ వసీం సోమవారం రక్తదానం చేసి మానవత్వాన్ని చాటి చెప్పారు. కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ముస్కాన్ అనే మహిళకు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. డోనర్ కోసం కుటుంబ సభ్యులు సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేయగా, సమాచారం తెలుసుకున్న మహమ్మద్ వసీం స్వచ్ఛందంగా స్పందించి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు. ఎండ తీవ్రత, ఉపవాసం వంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ 17వ సారి రక్తదానం చేయడం విశేషం. ఒక ప్రాణాన్ని కాపాడాలనే తపనతో చేసిన ఈ సేవపై బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, తెలుగు ప్రభ పత్రిక విలేకరి షౌకత్, మీడియా మిత్రులు, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు అభినందనలు తెలిపారు. మతం కంటే మానవత్వమే గొప్పదని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్, మర్చి 2(నినాదం):** ప్రజావాణి ద్వారా అందుతున్న దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సభా మండపంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ అంశాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిందిగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మొత్తం 345 దరఖాస్తులు అందాయి. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, పురపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ విభాగాధికారి మహేశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**-జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ**

**కరీంనగర్, మర్చి 2(నినాదం):** ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్య తలు స్వీకరించిన చిత్ర మిశ్రా ను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి దిశగా చేపట్టబోయే కార్యక్రమాలకు సహకారం అందించాలని కలెక్టర్ కోరగా, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విస్తృత ప్రచారానికి అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తాయని నరేందర్ రెడ్డి, హామీ ఇచ్చారు. కలెక్టర్ అనుభవం జిల్లా సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు నివాళులు, అన్నదానం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**





**కరీంనగర్, మర్చి 2(నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సహా నగరంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అజాతశత్రువుగా పేరుపొందిన శ్రీపాదరావు ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతి ప్రాంత అభివృద్ధికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వ తరఫున కూడా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించడం ఆయనకు లభించిన గౌరవానికి నిదర్శనమని తెలిపారు. అలాగే, ఆయన తనయుడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందంజలో ఉన్నారని కొనియాడారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. వేడుకలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,కలెక్టర్ చిత్ర మిశ్రా , మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే, లక్ష్మి కిరణ్,ఆర్డీవో మహేశ్వర్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ,మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్ ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజ శేఖర్ , ఎండి తాజ్, కార్పొరేటర్లు, పలువురు సర్పంచులు.నాయకులు, వెన్న రాజ మల్లయ్య ,మహ్మద్ తాజోద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, టేల భూమయ్య, ఆకుల ఉదయ్, ,మంద నగేష్ ముదిరాజ్, మూల కృష్ణారెడ్డి,వంగల విద్యాసాగర్, విక్టర్, నాగుల సతీష్, చెర్ల పద్మ, పంజాల స్వామి గౌడ్ , దిండుగాల మధు, మూల జయపాల్ , మాదాసు శ్రీనివాస్,సత్తినేని శ్రీకాంత్, శిల్ప, జ్యోతి రెడ్డి, రాచర్ల పద్మ, లాయి, అబ్దుల్ భారీ, కుంభాల రాజ్ కుమార్, బషీరుద్దీన్, మూల జయపాల్, కాంపల్లి కీర్తి కుమార్, ఎర్ర శ్రీనివాస్, స్వప్న శ్రీ, ముక్క భాస్కర్ శ్రీరాముల రమేష్, అనుబంధ సంఘాల నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణ

### ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 02 (నినాదం):** వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించే శిక్షణా కార్యక్రమాలను రైతులు ఉపయోగించుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. మరిపెడ డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో అదనపు వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర అధ్యక్షతన జరిగిన ఆత్మ కమిటీ సమావేశంలో సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో మార్చి 5,6,7 తేదీలలో ఆయా మండలాలలో రైతులకు రెండు రోజులపాటు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించే విధానాలపై వ్యవసాయాన్ని నిపుణులచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున రైతాంగం ఉపయోగించుకోవాలని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతూ,దళారీ వ్యవస్థ లేని మార్కెటింగ్ విధానాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహిస్తూ, రైతాంగానికి వ్యవసాయం లాభసాటిగా మార్చే విధంగా చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులు వీరాసింగ్, నరసింహారావు,వాహిని, చాయరాజ్, వినయ్ కుమార్, భాస్కర్, డైరెక్టర్స్ బొడ్డుపల్లి వెంకన్న కాలం శ్రీనివాస్ రెడ్డి చందులాల్, వెంకట్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానం



**కమలాపూర్ మార్చి 2 (నినాదం) :** సి సి కెమెరా వంద మందితో సమానమని కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని గూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎ సి పి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక సాధారణ రైతు గాజుల రమేష్ (చిన్న) గ్రామంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందించతగ్గ విషయం అని అన్నారు. మండల పరిధిలో జరుగుతున్న మోటార్ దొంగతనాలు దృష్ట్యా వాటిని అరికట్టాలనే ఉద్దేశంతో సిసి టీవీలను ఏర్పాటు చేయాలని సంకల్పంతో తన స్వంత ఖర్చులు 92,000 వేల రూపాయలతో గ్రామంలో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని తెలిపారు. సిసి కెమెరా యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాలు, బాల్యవివాహాలు నియంత్రణ గురించితెలిపారు.నైతిక విలువలు, ట్రాఫిక్ నిబంధనలు, గంజాయి వాడకం వలన జరుగు అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సి ఐ పి నవీన్, ఎస్సై వి దిలీప్, సి సి కెమెరాల దాత గాజుల రమేష్ (చిన్న) కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరవిందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్, పోడేటి భిక్షపతి,విష్ణుదాసు వంశిధర్ రావు, బొల్లం రాజిరెడ్డి,పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు మార్చి 10వరకు గడువు పెంపు

**కమలాపూర్ మార్చి 2 (నినాదం) :** 2026 -27 విద్యా సంవత్సరంకు తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి అడ్మిషన్ల కొరకు తీసుకునే దరఖాస్తులను మార్చి 10 వరకు పొడిగించినట్లు కమలాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ డా జి అనిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యనందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ కొరకు విద్యార్థులు తమ ఆధార్ కార్డు స్టడీ సర్టిఫికెట్ ,కులము ,పత్రాలతో దగ్గరలో ఉన్న మీ సేవలో, ఇతర ఇంటర్నెట్ కేంద్రాలలో అప్లై చేసుకోవాలన్నారు. వీటికి సంబంధించిన పరీక్షలు 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19 న ఉదయం 10 నుండి 12 గంటల వరకు ,7 నుండి పదవ తరగతికి సంబంధించి మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు, కావున విద్యార్థినీ విద్యార్థులందరు మార్చి 10లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# లక్ష్యాలను నూటికి నూరు శాతం పూర్తి చేయాలి

### కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, మార్చి 2 (నినాదం):** ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న దృష్ట్యా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించడం పై జిల్లా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో పెట్టుకోవద్దని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. హాస్టళ్ల తనిఖీపై నిర్దేశించిన ప్రొఫార్మాలో మండలాల ప్రత్యేక అధికారులు నివేదికను సమర్పించాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనున్నందున ఆయా పద్దుల కింద మంజూరైన నిధులు, చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలో గా పూర్తిచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ వృధా కాకుండా చూడాలని అన్నారు. వేసవి కార్యచరణ ప్రణాళిక కు సంబంధించి ప్రత్యేక అధికారులు వెంటనే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ, స్కాలర్షిప్ ల మంజూరు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇతర ఇంజనీరింగ్ శాఖలు, తదితర శాఖల ద్వారా చేపట్టిన పనులన్నిటిని ఎట్టి పరిస్థితులలో ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి చేయాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.మార్చి 15 నుండి 20 మధ్యలో రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా మండలాల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర జిల్లా స్థాయి నుండి ఎప్పటికప్పుడు రూపొందించే అన్ని రకాల కార్యాచరణ పనులలో భాగస్వాములై విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చే తోఫా పంపిణీ, మహిళా యోజన, కుట్టు మిషన్ల పంపిణీ, తదితర కార్యక్రమాలన్నింటిని మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## ఆత్మకు రెవిన్యూ డివిజన్ హామీపై మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**అమరచింత, మార్చి 2, (నినాదం):** ఆత్మకు రెవిన్యూ డివిజన్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ రహమతుల్లా మండల అధ్యక్షులు పరమేష్, మక్తల్ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ సోమవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసులు, డాక్టర్ వాకిటి శ్రీహరి లను హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రులతో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చి ఆత్మకూరు ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని కోరారు. ఆత్మకూరు రవి రెవెన్యూ డివిజన్ పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ఆత్మకూరు నాయకులతో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తామని వారితో అన్నట్లు తెలిసింది. ఆత్మకూరు అభివృద్ధి పథంలో నడిపేందుకు మీ మంత్రి వాకిటి శ్రీహరి చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి పొంగులేటి అన్నారు. ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ తప్పకుండా హామీని నెరవేస్తున్నట్లు స్పష్టమైన హామీ కూడా లభించినట్లు నాయకులు తెలిపారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే కాంగ్రెస్ పార్టీకి ఆత్మకూరులో తిరుగు లేదని ఆ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మంత్రి సానుకూల స్పందనపై కాంగ్రెస్ నాయకులు జోష్ పెరిగింది.

## ఉద్యానవన తోటల లాభాలపై రైతులకు అవగాహన



**అమరచింత, మార్చి 2, (నినాదం):** ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో చెన్నారెడ్డి ఆయిల్ పామ్ తోట లో ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉద్యానవన శాఖ,కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఫ్రీ యూనిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా కార్పొరేషన్ సంయుక్తంగా ఉద్యాపన ఉద్యానవన తోటల పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదివరకు సాగుచేసిన ఔత్సాహిక రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ సాగు, ప్రాముఖ్యత రైతుకు కలిగే లాభాలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఈ సబ్సిడీలు , రైతుకు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ పంట ఆదాయం మొదలైన విషయాలన్నీ ఈ కార్యక్రమంలో చర్చించారు. ప్రధానంగా కెవికె మదనాపురం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి మామిడి,చెరకు, వరి,ఆయిల్ పామ్ పంటల్లోవచ్చేటటువంటి పురుగులు తెగులు వాటి యజమాని పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఉద్యానవన అధికారి సురేష్ ఆయిల్ పామ్ పంటకు ఉండేటువంటి సబ్సిడీ పథకాలు మరియు తోటల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఫ్రీ యూనిక్ కంపెనీ నుండి కేతిరెడ్డి ఆయిల్ పంప్ పంట కోత కోసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పంట అమ్మకం గిట్టుబాటు ధర క్షేత్రస్థాయిలో రైతులకు కంపెనీకి మధ్య పనిచేసే అధికారుల సమన్వయం మొదలైన విషయాల గురించి తెలియజేశారు. ప్రస్తుతం ఆయిల్ పంట సాగు చేస్తూ పంటను కంపెనీకి అమ్ముతూ లాభాలు తీసుకుంటున్నాటువంటి రైతులు అనుభవాలను సమస్యలను మిగతా రైతులతో కూడా పంచుకోవడం జరిగింది. అదేవిధంగా వారు ఈ పంటను సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అర్జించవచ్చని మిగతా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కెవికె మదనాపురం ప్రధాన శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి కంపెనీ నుండి కేతిరెడ్డి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఏరియా మేనేజర్ వారి సిబ్బంది ఉద్యానవన శాఖ నుండి సురేష్ , సిబ్బంది, స్థానిక సర్పంచ్ ప్రజాప్రతినిధులు, రైతులు మాజీ పిఎసిఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది.

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు



**మిర్యాలగూడ, మార్చి 2 (నినాదం):** ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి సెట్ -I ప్రశ్నాపత్రాలు సోమవారం మిర్యాలగూడ వచ్చాయి. ప్రశ్నపత్రాలను మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మిర్యాలగూడ మండల విద్యాధికారి ధర్మా నాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య , బొడ్డు సైదులు ల ఆధ్వర్యంలో చీఫ్ సూపరిడెంట్, డిపార్ట్మెంటల్ అధికారుల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలు వేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

## ఈద్గా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే




**మిర్యాలగూడ, మార్చి 2 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ లోగల ముస్లిం మైనారిటీల ఈద్గా (ఖభరస్తాను) పారిశుధ్య పనులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు.రంజాన్ పర్వదినం వరకు పరిసరాలు పరిశుభ్రంగా చేసి ఇవాలని సూచించారు. సోమవారం ఉదయం ఈద్గాలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో అల్పాహార సమయంలో ముచ్చటించారు. ఎమ్మెల్యే తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉపేందర్ రెడ్డి కౌన్సిలర్లు జావిద్, హామీదుద్దీన్ (మోయిజ్) సలీం, ఫారూఖ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, అబ్దుల్లా, ఇమ్రాన్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమైక్య భవనానికి భూమిపూజ



**కోదాడ,మార్చి 2 (నినాదం):** అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి సోమవారం ఎంపీడీవో హరి సింగ్ నాయక్,సర్పంచ్ నరేష్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో హరీ సింగ్ మాట్లాడుతూ మహిళల సాధికారతకు,స్వయం సహాయక సంఘాల సమావేశాలు,సామాజిక కార్యక్రమాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోఏఈ రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ అంజయ్య,మట్టపల్లి రామకోటయ్య,వివోఏ రెడ్డిమళ్ల ఉషారాణి,సంఘ బంధం అధ్యక్షురాలు రెడ్డిమళ్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# సూచిక బోర్డు లేక వాహనదారుల తికమక



**కోదాడ,మార్చి 2(నినాదం):** అనంతగిరి మండల కేంద్రం నుండి చనుపల్లి వరకు నూతన రహదారి నిర్మించబడింది. అయితే, రహదారి మధ్యలోని పాలవరం, కిష్టాపురం గ్రామాలకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వలన వాహనదారులు గందరగోళంలో పడుతున్నారు. ఈ రహదారి ద్వారా ఎక్కువ మంది వాహనదారులు పాలవరం మీదుగా ఖమ్మం పట్టణానికి వెళ్లడం జరుగుతోంది. సూచిక బోర్డులు లేకపోవడం కారణంగా చాలామంది వాహనదారులు మార్గాన్ని తెలియక అక్కడే ఆగి సమయాన్ని వృధా చేసుకోవాల్సి వస్తోంది. నిత్యం ప్రయాణించే వారికైతే ఇబ్బందులు కానీ కొత్తగా వచ్చేవరకు మాత్రం ఇబ్బందులు తప్పవు.. అధికారులు త్వరగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారుల సౌలభ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## బొడ్రాయి 8వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి



**కోదాడ,మార్చి 2(నినాదం):** కోదాడ నాభి శిల బొడ్రాయి అమ్మవారి 8 వ వార్షికోత్సవం ఈనెల 10వ తారీఖున నిర్వహించనున్నట్లు బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. వేద పండితుల తిథి ప్రకారం పదో తారీకు తెల్లవారుజామున వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా జరుగనున్నాయని పట్టణ మహిళలు,ప్రజలందరూ బోనాల తో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పున ప్రతిష్ట కమిటీ సభ్యులు కోట వెంకటేశ్వరరావు, పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, పందిరి సత్యనారాయణ,వేముల రాముడు, పారా వెంకటేశ్వర్లు, పసుపులేటి నరసింహారావు, చింతపండు నరసింహారావు, ఉపేందర్, కోట వెంకటేశ్వరరావు, చలిగంటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 2 (నినాదం):** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, వి ఆర్ డి ఆర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరు వెంకన్న, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింత సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ పాత్ర కీలకమైనదని రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కు ప్రతి యువజన నాయకులు కృషి చేయాలని సూచించారు. అనంతరం , కేక్ కట్ చేసి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింత నవీన్, భాష గౌతం ,నాగరాజు, వంశీ, ప్రభాకర్, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి వెంట కంపచెట్ల తొలగింపు



**కోదాడ,మార్చి 2(నినాదం):** అనంతగిరి మండలం వెంకట్రాం పురంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా, పదవ వార్డులోని ఇందిరమ్మ కాలనీలో ప్రమాదకరంగా పెరిగిన కంపచెట్లను సోమవారం తొలగించారు. సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ నేతృత్వంలో ఈ పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. రహదారి వెంట చెట్లు పెరగడం వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే తమ లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోటయ్య, 10వ వార్డు సభ్యురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో మేయర్‌కు ఘన సన్మానం


### జర్నలిస్టులకు సంక్షేమ పథకాలలో తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

### నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి మార్చి 2( నినాదం):** నల్లగొండలోని జర్నలిస్టు సంక్షేమం కోసం ని రంతరం ఆలోచ న చేస్తున్న ప్రజా ప్ర భుత్వంకు అండగాని లవాలని నల్లగొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైత న్య శ్రీనివాస్ రెడ్డి కో రారు. ప్రజల కోసం తీసుకువస్తున్న సం క్షేమ పథకాలను ప్ర జలకు చేర వేసేలా జర్నలిస్టులు తమ వంతు పాత్రతో కృషి చేయాలని అప్పీల్ చేశారు. నల్లగొండ మేయర్ గా బా ధ్యత లు స్వీకరించిన బుర్రి చైతన్య శ్రీనివా స్ రెడ్డి దంపతులను సోమ వారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న ల్లగొండలోని ఆమె నివాసంలో శాలు వాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజ లకు వారధిగా జర్నలిస్టులు కృషి చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీ సుకు రావాలని సూచించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రజా సంక్షేమంతో పాటు నల్ల గొండలో సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దు తా మని అందులో జర్నలిస్టుల భాగ స్వామ్యం ఎంతో అవసరమన్నారు. సు దీ ర్ఘ కాలంగా జర్నలిస్టుల చిర కాల కోరిక అయినటువంటి ఇ ళ్ల స్థలాల సమస్యను సాధ్య మై నంత త్వరితగతిన మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తమ వంతుగా కృ షి చేస్తామని హామీ ఇచ్చారు.టీయూడబ్ల్యూజే 143 అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌ డ్, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పు లి మామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, కోశాధికారి దం డం పల్లి రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడాలని మంత్రి, ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టుల చిరకాల వాంఛ అయి నటువంటి ఇళ్ళ స్థలా లతో పాటు జిల్లా కేంద్రంలో జర్నలిస్టు శాశ్వత భవనం, గ్రూపు భీమా వంటి విషయాల్లో సహాయ, సహ కారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలి స్టు లు దీకొండ రవిశంకర్, పిల్లలమర్రి శ్రీనివాస్, రెడ్డిపల్లి యాద గిరి, వెంకట్ రెడ్డి, సల్వాది జానయ్య, వెంకట్ రెడ్డి, అల్లి మల్లి కార్జున్ యాదవ్, ఉబ్బని సైదులు, నీలం వెంకటమధు, భా స్కర్, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివా స్, చింత యాదగిరి, వినోద్, పెద్దగోని మధు, భోగరి రామ కృ ష్ణ, ఓడపల్లి మధు, రవి, కత్తులహరి, శివ, కట్టయాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బుద్ధునితో నా ప్రయాణం నాటకం విజయవంతం చేయండి



**మిర్యాలగూడ, మార్చి 2 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో నేడు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ప్రదర్శించే "బద్ధునితో నా ప్రయాణం" నాటకం ప్రతి ఒక్కరు చూసి విజయవంతం చేయాలని నిర్వాహకులు డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ జాడి రాజు అన్నారు. సోమవారం స్థానిక మిర్యాలగూడ లోని విజేత డిగ్రీ కళాశాలలో జ్యోతి హాస్పిటల్ లో ప్రచార నిమిత్తం పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు ఈ నాటకం చూసి జీవిత సత్యాన్ని తెలుసుకోవాలన్నారు. బుద్ధుడు చెప్పిన మార్గాలను ప్రతి మనిషి పాటించినట్లయితే సుఖమయ జీవితాన్ని అనుభవించవచ్చని అన్నారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, జె కొండల్ రెడ్డి, బొప్పని నగేష్ కందుకూరి సుదర్శన్, దేగల వీటి,హరికృష్ణ, మధు అఖిల్, అజయ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వార్డుసభ్యుల శిక్షణ తరగతులు



**చింతపల్లి, మార్చి 2(నినాదం) :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం శిక్షణ తరగతులను ప్రారంభించారు. మండలంలోని 36 గ్రామ పంచాయతీలకు గాను మూడు బ్యాచులుగా విభజించి మొదటి బ్యాచ్ లో 11 గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు నేటి నుంచి ఈనెల 7వ తేదీ వరకు శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ శిక్షణ తరగతులను సద్దినం చేసుకోవాలని సూచించారు. ప్రతి సభ్యునికి పంచాయతీరాజ్ చట్టం పైన అవగాహన కలిగించడం కోసమే శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ హిందూజా , రిసోర్స్ పర్సన్లు ఎస్ .మురళీమోహన్, కె. బాలయ్య, సంతోష్, యూసఫ్ , వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ

**నూతనకల్, ఫిబ్రవరి 2(నినాదం):** గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీవో సునీత అన్నారు.నూతనంగా ఎన్నికైన జీపీలో వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 8న నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వార్డు మెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డులో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలని పంచాయతీరాజ్ చట్టం,గ్రామసభల నిర్వహణ,ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తామని చెప్పారు.వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హామీలు కాదు.. అమలే ఆయుధం

## మంత్రి అడ్లూరి స్పష్టీకరణ.. ఎన్నికల్లో హామీని నెరవేర్చుతూ ధర్మపురికి డిగ్రీ కళాశాల మంజూరు

## ఇంటర్‌తో ఆగిన కలలకు రెక్కలు.. ఉన్నత విద్యతో ఆడబిడ్డల చదువుకు బూస్ట్





**ధర్మపురి మార్చి 2 (నినాదం):**
ఎన్నికల హామీ అమలు దిశగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరో ముందడుగు వేశారు. ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ధర్మపురికి డిగ్రీ కళాశాల మంజూరు చేయించడమే కాకుండా మంజూరైన డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మపురిని చదువుల కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో డిగ్రీ కళాశాల మంజూరు జరిగిందని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

**నాలుగు కోర్సులు.. 240 సీట్లు**
డిగ్రీ కళాశాల ప్రారంభ దశలో దోస్త్ ద్వారా బీఏ, బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (లైఫ్ సైన్స్), బీఎస్సీ (ఫిజికల్ సైన్స్) కోర్సుల్లో మొత్తం 240 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. తాత్కాలికంగా జూనియర్ కళాశాల ప్రాంగణంలోనే తరగతులు నిర్వహించి, ఏడాది లోపే శాశ్వత భవనం నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**బాలికలకు వరం**
ఇంటర్ పూర్తి చేసిన బాలికలకు తర్వాత డిగ్రీ కళాశాల అందుబాటులో లేక దూరప్రాంతాలకు వెళ్లలేక అనేక మంది విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, చదువు ఆపాల్సి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. కొత్త కళాశాల ప్రారంభంతో స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు.


**మరిన్ని విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి**
భవిష్యత్తులో బీఈడీ, బీఫార్మసీ, వంటి ఉన్నత కోర్సులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పుష్కరాల దిశగా అభివృద్ధి**
2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో సుమారు రూ.944 కోట్లతో అభివృద్ధి అంచనాలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు.
పుష్కరాల నాటికి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి ధర్మపురి రూపురేఖలు మార్చుతామని వెల్లడించారు.బస్సు డిపో, రెవెన్యూ సబ్ డివిజన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఏర్పాటు వంటి హామీలను దశలవారీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి రాజు , వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ నాయకులు, తహసీల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎస్ కె ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.









వరిగుంతం జిపి నిధులు

# గ్రామపంచాయతీ నిధుల్లో గోల్‌మాల్

## కంప్యూటర్ ఆపరేటర్ ఖాతాలోకి నిధుల మళ్లింపు

### కార్యదర్శులపై యువకుల ఫిర్యాదు, ఆధారాల సమర్పణ

### అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

**కొల్చారం, మార్చి 2 (నినాదం):**
కొల్చారం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. గ్రామపంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్ కోటతో కుమ్మక్కై లక్షల రూపాయలను ఆయన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో, ఎంపీఓలకు సమాచారం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వరిగుంతం గ్రామానికి చెందిన దండు ప్రశాంత్‌తో పాటు యువకులు సోమవారం ప్రజావాణిలో ఆధారాలతో ఫిర్యాదు చేశారు. వరిగుంతం, రంగంపేట, సంగాయిపేట, పోతిరెడ్డిపల్లి, కొంగోడు గ్రామపంచాయతీల నిధులు కంప్యూటర్ ఆపరేటర్ ఖాతాలోకి జమ చేసినట్లు తెలిపారు. గ్రామసభలో ఖర్చు వివరాలు అడిగితే కార్యదర్శులు సరైన బిల్లులు చూపలేకపోయారని ఆరోపించారు. గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని, ఈ విషయంపై ఆర్టీఐ కూడా దాఖలు చేసినట్లు తెలిపారు.ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా బేగం మాట్లాడుతూ, ఖర్చు వివరాలు లేకుండా నిధులు మళ్లించినట్లు తేలితే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్ కోట తన ఖాతాలో నిధులు జమ అయిన విషయం నిజమేనని, అయితే ఆ మొత్తాన్ని తిరిగి కార్యదర్శుల ఖాతాల్లోకి జమ చేసినట్లు వివరణ ఇచ్చారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ఇదే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తూ, వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





**సంగారెడ్డి బ్యూరో, మార్చి 2 (నినాదం)**
గ్రామాల సర్వతో ముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతా యుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు (నాలుగు మండలాలకు చెందిన 4వ బ్యాచ్) నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ,శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామానికి మంచి చేయాలన్న, గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా చట్టపరమైన నిబంధనల మేరకు అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎలా గుర్తించాలి, వాటిని ఎలా పరిష్కరించాలి, అందుబాటులో ఉన్న నిధులను ఎలా సక్రమంగా వినియోగించుకోవాలి వంటి అంశాలపై ఈ శిక్షణ ద్వారా స్పష్టత లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యతని అన్నారు. నిధులను సక్రమంగా వినియోగించి, ప్రాధాన్యత ఆధారంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మార్చి 31 లోగా పూర్తిచేయాలని కోరారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సవ్యంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా పనిచేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్‌తో కూడిన బ్యాగులను జిల్లా కలెక్టర్ సర్పంచులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, డి.డబ్ల్యూ.ఓ లలిత కుమారి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

## నిందితుడిని ఏసీబీ కోర్టుకు తరలించిన అధికారులు

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏసీబీ వరుస దాడులు



**కుత్బుల్లాపూర్, మార్చి 2 (నినాదం)**
కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేసిన జూనియర్ అసిస్టెంట్ (ఇన్-ఛార్జ్ గ్రామ పాలనా అధికారి) జి. గణేష్, ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కారు.బాధితుడి నుంచి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ ప్రాసెస్ చేయడానికి గణేష్ రూ. 20వేలు లంచం డిమాండ్ చేశారు. అందుకుగాను గతంలోనే రూ. 5వేలు అడ్వాన్స్ తీసుకున్నారు. మిగిలిన రూ. 15,000 నగదును సోమవారం బాధితుడి నుంచి తీసుకుంటుండగా, సిటీ రేంజ్-1 ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. నిందితుడి నుంచి లంచంగా తీసుకున్న నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకుంటున్న గణేష్ ఎసిబి అధికారులు అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని, ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 1064 కు లేదా వాట్సాప్ నంబర్ 9440446106 కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు కోరారు. ఈ మధ్యకాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సర్కిల్ కార్యాలయాలలో వరుస ఏసీపీ దాడులు జరుగుతున్న అధికారుల తీరులో మార్పు రావడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హైప్ పెంచుతున్న పవన్ నయా లుక్



పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన దేఖ్ లేంగే సాలా నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ ఏదో ఒక ప్రమోషనల్ మెటీరియల్ రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. తాజాగా రిలీజ్ చేసిన లుక్‌లో ఉస్తాద్ భగత్ సింగ్‌గా పవన్ కల్యాణ్ తన దైన స్టైల్‌లో చైర్‌పై కూర్చొని ఛిల్ అవుట్ మూడ్‌లో ఉండటం చూడొచ్చు. ఈ స్టిల్ చూస్తుంటే అభిమానులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో పుష్కలంగా ఉండబోతున్నట్టు హరీష్ శంకర్ హింట్ ఇచ్చేస్తున్నాడు. తాజా లుక్ అభిమానులు, మూవీ లవర్స్‌లో మరింత హైప్ పెంచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



NINADAM CINEMA

# విశ్వనాథ్ అండ్ సన్స్‌గా సూర్య చిత్రం..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కథానాయకుడిగా, 'లక్కీ భాస్కర్' ఫేమ్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది. సూర్య కెరీర్‌లో 46వ చిత్రంగా రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సూర్య కళ్లద్దాలు ధరించి ఓ చిన్నారిని ఎత్తుకుని కనిపిస్తున్నారు. సింపుల్ కానీ ఎమోషనల్ టచ్‌తో ఉన్న ఈ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. సూర్యలో కనిపిస్తున్న పరిపక్వత, బాధ్యతాయుతమైన తండ్రి పాత్ర ఛాయలు పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ట్రెండింగ్‌లో నిలిచింది.

# కెరీర్ బిగినింగ్‌లో ఎన్నో కష్టాలు

తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్గా చాలా సంవత్సరాలు కెరీర్ను కొనసాగించిన వారిలో రకుల్ ప్రీత్ సింగ్ ఒకరు. ఈమె ఎంతో మంది స్టార్ హీరోల సినిమాల్లో నటించి గొప్ప గుర్తింపును సంపాదించుకుంది. చాలా కాలం పాటు అద్భుతమైన రీతిలో కెరీర్ను కొనసాగించిన ఈ బ్యూటీకి తెలుగు చిత్రసీమలో ప్రయాణం మొదలుపెట్టిన కొత్తలో అనేక కష్టాలు ఎదురయ్యాయి. ఏకంగా ఈ బ్యూటీని ఒక సినిమాలో హీరోయిన్గా సెలెక్ట్ చేసి, కొన్ని రోజులు షూటింగ్ కూడా చేశాక మూవీ నుండి తొలగించారు. అలా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న ఈమె ఆ తర్వాత మంచి విజయాలను అందుకొని అద్భుతమైన స్థాయికి చేరుకుంది. ఇంతకు రకుల్ హీరోయిన్గా సెలెక్ట్ అయ్యాక, కొన్ని రోజుల షూటింగ్ కూడా చేశాక ఏ సినిమా నుండి తొలగించబడింది అనుకుంటున్నారా? అది మరేదో కాదు, మిస్టర్ ఫర్ఫెక్ట్. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్లుగా దశరథ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్లో దిల్ రాజు నిర్మించారు. ఈ సినిమాలో మొదట కాజల్ అగర్వాల్ పాత్రకు రకుల్ ఎంపికైంది. ఆమెపై ఏకంగా కొన్ని రోజుల షూటింగ్ కూడా చేశారు. కానీ ఆ తర్వాత ఆ సినిమాకు ఆమె సరిపోదనే ఉద్దేశంతో ఆమెను తొలగించి, అదే స్థానంలో కాజల్ అగర్వాల్ ను పెట్టుకున్నట్లు ఈ సినిమా నిర్మాత అయిన దిల్ రాజు ఒకానొక ఇంటర్వ్యూలో భాగంగా చెప్పారు. ఇక రకుల్ 'వెంకటాద్రి ఎక్స్ప్రెస్' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే విజయాన్ని, గుర్తింపును దక్కించుకుంది. ఆ తర్వాత తక్కువ కాలంలోనే స్టార్ హీరోల సినిమాల్లో నటించి ఎన్నో విజయాలను అందుకొని చాలా ఏళ్ల పాటు మంచి దశలో కెరీర్ను ముందుకు సాగించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగు సినిమాల్లో నటించడం కంటే కూడా తమిళ, హిందీ చిత్రాలు చేయడంపై ఆసక్తి చూపిస్తుంది



# స్వగ్రామంలో విరోష్ సందడి

టాలీవుడ్ క్రేజీ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం తుమ్మెన్‌పేట గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ జంట డప్పు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా గ్రామంలోకి ప్రవేశించారు. అనంతరం తులసిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సత్య నారాయణ స్వామి వ్రతంలో ఆసీనులై, కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ బద్ధంగా కార్యక్రమాలను నిర్వహించారు.



# టాక్సిక్ ఫస్ట్ సాంగ్ విడుదల

కన్నడ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్'. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకులను మెప్పించింది. అయితే, తాజాగా ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. యశ్, కియారా ఆద్వాణిల మధ్య సాగే 'తాబాహీ..' ఈ పాటను విశాల్ మిశ్రా ఆలపించగా రామజోగయ్య శాస్త్రి తెలుగు సాహిత్యం రాశారు. టాక్సిక్‌లో నదియా అనే పాత్రలో కియారా నటిస్తున్న విషయం తెలిసిందే. టాక్సిక్ మూవీ నుంచి తాజాగా విడుదలైన ఈ పాట మొదటిసారి వినగానే బాగుంది. కానీ, మరింత బలంగా ఆకర్షించేందుకు మరికొంత సమయం పట్టొచ్చు. సినిమా నుండి రొమాంటిక్ సాంగ్‌ను ఆశించిన వారు కొంచెం నిరాశ చెందవచ్చు. ఒకే పోస్టర్‌తో సాంగ్‌ను విడుదల చేశారు. కనీసం వీరిద్దరి స్టిల్స్, విజువల్స్ చేర్చకుండా పాటను విడుదల చేయడంతో ఇది అభిమానులను మరింత నిరాశపరచవచ్చు. ఈ సినిమా మార్చి 19న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది.

# వారణాసి షెడ్యూల్‌పై ప్రియాంక హింట్



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వారణాసి'పై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం జార్జియాలో కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంటోంది. ఈ యాక్షన్ అడ్వెంచర్ డ్రామాలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే ప్రకాష్ రాజ్, ఆర్. మాధవన్ వంటి అగ్ర నటులు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం సినిమాకు మరింత బలం చేకూరుస్తోంది. ఇటీవల ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ చిత్రం 'ది బ్లఫ్'ను చూసిన మహేష్ బాబు, ఆమె నటనపై ప్రశంసలు కురిపించారు. దీనికి ప్రియాంక "సీ యూ సూన్ ఇన్ అంటార్కిటికా" అంటూ రిప్లై ఇవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ఈ కామెంట్‌తో 'వారణాసి' నెక్స్ట్ షెడ్యూల్ అంటార్కిటికాలో జరగనుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. విభిన్నమైన లొకేషన్లు, భారీ విజువల్స్ రాజమౌళి సినిమాల ప్రత్యేకత అన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే జార్జియా అడవుల్లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడు అంటార్కిటికా షెడ్యూల్ ఉంటే, అది భారతీయ సినీ చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచే అవకాశముంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787